సంపుటి : 10
సంచిక : 18
గురువారం
15 అక్టోబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-

విశ్వంవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE

E-PAPER



Contact For Ads:
7579339999

ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్

బీబీ రహస్య చర్చలు



అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఇరాన్‌పై భారీ దాడులను పునఃప్రారంభించాలా.. వద్దా? అనే విషయంపై అమెరికా–ఇజ్రాయెల్ రహస్య చర్చలు జరుపుతున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అగ్రరాజ్యంలో ఎన్నికలు ముగిసే లోపు (నవంబర్ చివరి నాటికి) టెహ్రాన్‌పై భారీ సైనిక చర్య మిగతా.. 2లో..

విజయనగరం జడ్పీ రేసులో

బొత్స అనూష?

- టీడీపీలోకి వెళ్లిన మేనల్లుడు చిన్న శ్రీనుకు చెక్ పెట్టే వ్యూహం
- జీసీ మహిళకు రిజర్వ్ కావడంతో మారిన సమీకరణాలు
- చిన్న శ్రీను కూడా తన కుమార్తెను బరిలోకి దించనున్నట్లు ప్రచారం



విజయనగరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా జెడ్పీ చైర్‌పర్సన్ పీఠం కోసం వైసీపీ కొత్త వ్యూహానికి మిగతా.. 2లో..

ప్రజాబలంపై కాదు..
పోలీసు బలంపై

ఆధారపడ్డారు

మాజీ మంత్రి కన్నబాబు



తాడేపల్లి, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాబలంపై కాకుండా పోలీసుల శక్తిపై ఆధారపడిందని వైసీపీ ఆరోపించింది. వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు అధికార యంత్రాంగాన్ని మిగతా.. 2లో..

వివేకా హత్య కేసులో

ఈడీ విచారణకు హాజరైన వైఎస్ అవినాశ్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన మనీ లాండరింగ్ ఆరోపణలపై వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఈరోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో ఆయన అధికారుల ఎదుట హాజరయ్యారు. ఈ కేసులో ఆర్థిక లావాదేవీల మిగతా.. 2లో..



విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

- నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు
- గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన ప్రముఖులు
- ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న రాష్ట్రపతి
- దర్శనం కోసం వేచి ఉన్న భక్తులను ఆప్యాయంగా పలకరించిన ముర్ము

విజయవాడ, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మిగతా.. 2లో..



ఏపీలో స్థానిక సంస్థల

ఎన్నికల షెడ్యూల్ విడుదల



అమరావతి, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఈమేరకు షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

'పుర' ఎన్నికలు..

నామినేషన్ల గడువు: అక్టోబరు 18
ఉపసంహరణ గడువు: అక్టోబరు 21
పోలింగ్ తేదీ: అక్టోబరు 28
ఓట్ల లెక్కింపు: అక్టోబరు 30

ఎంపీటీసీ, జడ్పీటీసీ..

నోటిఫికేషన్: అక్టోబరు 19
నామినేషన్ల గడువు: అక్టోబరు 23
ఉపసంహరణ గడువు: అక్టోబరు 27
ఎన్నికల తేదీ: నవంబరు 3
ఓట్ల లెక్కింపు: నవంబరు 5

మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు..

గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి విడత, 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుంది.

తొలి విడత..

నోటిఫికేషన్: నవంబరు 13
నామినేషన్ల గడువు: నవంబరు 17
ఉపసంహరణ గడువు: నవంబరు 21
పోలింగ్ తేదీ: నవంబరు 26

రెండో విడత..

నోటిఫికేషన్: నవంబరు 16 మిగతా.. 2లో..

జగన్ అక్రమాస్తుల కేసులపై

కీలక పరిణామం

జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు



అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై ఉన్న సీబీఐ కేసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులను కూడా రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం కానుంది. ఈ కేసుల్లో జగన్‌తో పాటు మరో 70 మంది నిందితులను వ్యక్తిగతంగా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. జగన్‌పై దాదాపు దశాబ్దకాలంగా 9 ఈడీ ఛార్జిషీట్లు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై విచారణను మిగతా.. 2లో..

పాకిస్థాన్ మళ్లీ 'హ్యాండ్ ఇచ్చింది'..



అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఒక చిన్న గెరిల్లా దళమైన హూతీలు సౌదీ అరేబియాపై వరుస దాడులు చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారు. రియాద్‌కు నమ్మకంగా ఉన్నట్లు నటించే పాకిస్థాన్ మరోసారి ముఖం చాటేసింది. ఇన్ని దాడులు జరుగుతున్నా ఇస్లామాబాద్ ఉలుకుపలుకు లేకుండా ఉండటం గమనార్హం. ఆగస్టు 7న సౌదీ, పాకిస్థాన్, తుర్కియేలు 'మక్కా ఒప్పందం' పేరిట రక్షణ ఒడంబడికను కుదుర్చుకున్నాయి. తమలో ఏ ఒక్కరిపైన దాడి జరిగినా మూడు దేశాలూ రంగంలోకి దిగుతాయని హెచ్చరించాయి. కానీ గెరిల్లాల దెబ్బకు సౌదీ మిగతా.. 2లో..

విద్యుత్ అంతరాయాలపై

సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : విద్యుత్ అంతరాయాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితుల్లో మార్పు రావడం లేదని.. విద్యుత్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ప్రమాదం ఉన్నప్పటికీ.. ఉత్పత్తి పెంచడం లేదని మండిపడ్డారు. నైనీ, మహానది నుంచి బొగ్గు లింకేజీలున్నా.. ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని.. స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీనీ సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయాలకు వెంటనే కారణాలు తెలపాలని ఆదేశించారు. సరఫరా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

యూకే బృందంతో సీఎం భేటీ

అంతకుముందు ముఖ్యమంత్రితో యూకే మేయర్ల బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా తెలంగాణలో యూకే పెట్టుబడులకు అవకాశాలపై చర్చించారు. యూకే–తెలంగాణ వాణిజ్య సంబంధాలను పటిష్ఠం చేసేలా.. వైద్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ "యూకే– ఇండియా సీతఈవీ అండ్ రీజినల్ సినర్జీస్" నివేదికను సీఎం ఆవిష్కరించారు. రాష్ట్ర ఉత్పాదక రంగ సామర్థ్యాన్ని, వృద్ధి అవకాశాలను సీఎం వివరించారు. తెలంగాణలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల లభ్యత, వ్యాపార అనుకూల వాతావరణం మిగతా.. 2లో..

కూటమి పాలనలో కొలువుల జాతర..

ఇచ్చిన మాటకు కట్టుబడ్డాం

- మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ
- 150 రోజుల్లోనే 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ పూర్తి చేశామని వెల్లడి
- గెస్ట్ లెక్చరర్లు, పోలీస్ ట్రైనీల పారితోషికాలు, పైపెండ్లు భారీగా పెంపు
- 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లోకేశ్ కృషి చేస్తున్నారని వ్యాఖ్య
- గత వైసీపీ పాలనలో నిరుద్యోగుల భవిష్యత్తు నాశనమైందని విమర్శ



మంగళగిరి, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొలువుల జాతర కొనసాగుతోందని, ఇచ్చిన మాటకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని టీడీపీ సీనియర్ నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. సీబీఎన్ అంటే డీఎస్సీ అని, డీఎస్సీ అంటేనే సీబీఎన్ అని, మాట ఇస్తే నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ మార్క్ పాలన అని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థ ప్రక్షాళన జరుగుతోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులు నరకం చూశారని వర్మ తీవ్రంగా విమర్శించారు. ఒక్క జాబ్ క్యాలెండర్ గానీ, డీఎస్సీ గానీ ఇవ్వకుండా యువత మిగతా.. 2లో..

జనసేనలో చేరిన

వంగవీటి రాధా

- కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కల్యాణ్
- విజయవాడ మేయర్ రేసులో రాధా పేరు
- జనసేనలో చేరిన తిరుపతికి చెందిన ప్రవీణ్ ప్రమోద్
- విజయవాడలో 35 డివిజన్లు జనసేన కోరుకున్నట్లు సమాచారం
- కూటమి సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు



అమరావతి, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రవీణ్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది. విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా మిగతా.. 2లో..

కమీషన్లు పంచుకునేందుకు సింగరేణిని

కొల్లగొడుతున్నారు

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



గోదావరిఖని, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. వాటాలు కుదరక నైనీ బొందర్లను రద్దు చేశారని ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని ఈమేరకు ప్రసంగించారు. "సింగరేణిలో నైనీ కుంభకోణాన్ని అడ్డుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మిగతా.. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ చైర్మన్ రాధాకృష్ణ, ఈవో షీనా నాయక్ ఆమెను ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు ఆమెకు పట్టువస్త్రాలు, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులను రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్

చేపట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. గత వారం ట్రంప్‌తో సంభాషణలో భాగంగా నెతన్యాహు ఇరాన్ మళ్లీ అణ్వాయుధాల కోసం ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ అణ్వాయుధ శక్తిని నిర్వీర్యం చేయడానికి దాడులను పునఃప్రారంభించేలా ట్రంప్‌ను ఒప్పించేందుకు టీబీ ప్రయత్నిస్తున్నట్లు సదరు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా, ఇరాన్‌లోని పికాక్స్ పర్వతంలోని చమురు శుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రణాళికల్లో భాగంగా నెతన్యాహు సలహాను ట్రంప్ అంగీకరించినట్లు సమాచారం. అయితే, దాడులు ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయంపై స్పష్టతనివ్వలేదు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, యూఎస్ సెంట్రల్ కమాండ్ అధికారులు సైతం ఇజ్రాయెల్ ఆలోచనకు మద్దతు తెలిపారు. నవంబర్‌లో అమెరికాలో ఎన్నికలు ఉండగండతో ఈ దాడుల ప్రభావం వాటిపై పడే అవకాశం ఉందని ట్రంప్ సలహాదారులు ఆయనకు సూచించడంతో అమెరికా అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ మనసు మార్చుకుంటే వెంటనే దాడులు చేసేలా అమెరికా-ఇజ్రాయెల్ సైన్యాలు అప్రమత్తమయ్యాయి. ఇందులో భాగంగానే అమెరికా విమాన వాహక నౌకలు సైతం పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అగ్రరాజ్యం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

విజయనగరం జడ్పీ రేసులో బొత్స అనూష?

పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే వైసీపీని వీడి టీడీపీలో చేరిన తన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కి రాజకీయంగా చెక్ పెట్టేందుకు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తన కుమార్తె బొత్స అనూషను రంగంలోకి దించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని ఈసారి బీసీ (మహిళ)కు రిజర్వ్ చేశారు. ఇదే ఇప్పుడు రాజకీయ సమీకరణాలకు కేంద్ర బిందువుగా మారింది. గతంలో వైసీపీ తరఫున జెడ్పీ చైర్మన్‌గా ఉన్న చిన్న శ్రీను, ఇప్పుడు టీడీపీ కూటమి తరఫున తన కుమార్తె సిరి సహస్రను బరిలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న శ్రీను దూకుడుకు కళ్లెం వేయాలంటే, బొత్స కుటుంబం నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని వైసీపీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా వృత్తిరీత్యా డాక్టర్ అయిన బొత్స అనూషను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం బొత్స అనూష భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవేళ పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆమె విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ బరిలో నిలవడం ఖాయమని చెబుతున్నారు. ఇదే జరిగితే విజయనగరం జెడ్పీ ఎన్నికల పోరు, బొత్స కుటుంబ సభ్యుల మధ్య ప్రత్యక్ష పోరుగా మారి రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించడం ఖాయం.

పోలీసు బలంపై ఆధారపడ్డారు

దుర్వినియోగం చేస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కురసాల కన్నబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రజాబలం లేకే చంద్రబాబు ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. వైసీపీ తరఫున పోటీ చేయాలనుకుంటున్న వారిని బెదిరిస్తున్నారు. పాత కేసులు తిరగదోడి, బైండోవర్ల పేరుతో ఉదయం నుంచి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టి వేధిస్తున్నారు. కులద్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో కావాలనే జాప్యం చేస్తున్నారు" అని ఆరోపించారు. క్వాంటం కంప్యూటింగ్ గురించి మాట్లాడే ప్రభుత్వం, కాస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఒక యాప్‌ను సరిగా నడపలేకపోతోందా అని ఆయన ప్రశ్నించారు. 24 గంటల్లో మాన్యువల్‌గా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పూర్తిగా వెబ్‌కాస్టింగ్ చేయాలని, సున్నితమైన ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని కన్నబాబు డిమాండ్ చేశారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల కేటాయింపులోనూ అవకతవకలు జరిగాయని, ఇవి ప్రజల సౌలభ్యం కోసం కాకుండా అధికార పార్టీకి అనుకూలంగా జరిగాయని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, జగన్ నాయకత్వంలో ప్రతి వార్డులోనూ పోటీ చేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈడీ విచారణకు హాజరైన వైఎస్ అవినాశ్ రెడ్డి

కోణంలో ఈడీ అధికారులు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. ఈ హత్య వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలపై... ముఖ్యంగా రూ.40 కోట్ల డీల్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్) కింద హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన ఆర్థిక లావాదేవీలను ఈడీ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, చార్జిషీట్ల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో భాగంగా ఈడీ ఇప్పటికే పలువురు నిందితులను, అప్రూవర్లుగా మారిన వారిని కూడా విచారించింది. 2019 నుంచి జరిగిన బ్యాంకు లావాదేవీలు, నిధుల బదిలీలపై లోతుగా ఆరా తీస్తోంది. గతంలో హైదరాబాద్, కడప జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలతో పాటు లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజా విచారణతో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది.

జనసేనలో చేరిన వంగవీటి రాధా

స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలును రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, జడ్పీ చైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది. స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల పంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

ఎన్నికల షెడ్యూల్ విడుదల

నామినేషన్ల గడువు: నవంబరు 20
ఉపసంహరణ గడువు: నవంబరు 24
పోలింగ్ తేదీ: నవంబరు 29

మూడో విడత..

నోటిఫికేషన్: నవంబరు 19
నామినేషన్ల గడువు: నవంబరు 23
ఉపసంహరణ గడువు: నవంబరు 27
పోలింగ్ తేదీ: డిసెంబరు 2

కీలక పరిణామం

వేగవంతం చేయాలని కోరుతూ ఈడీ అధికారులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ కోర్టులో నిందితులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు రాకపోవడంతో కేసుల విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈడీతో పాటు మాజీ మంత్రి హరిరామజోగయ్య, మరికొందరు కూడా విచారణను వేగవంతం చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తీసుకున్న తాజా నిర్ణయంతో జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఇకపై వేగంగా ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది.

పాకిస్థాన్ మళ్లీ 'హ్యాండ్ ఇచ్చింది'..

విలవిలలాడుతోంది. అయినా పాక్ పట్టించుకోకపోవడం గమనార్హం.

ఇరాన్‌తో భయం..

పాకిస్థాన్‌కు యుద్ధంలో దిగాలనివున్నా ఇరాన్ భయం నిలువరిస్తోంది. ఇప్పటికే భారత్ ధాటికి పలు మైనిక స్థావరాలను కోల్పోయింది. ఇరాన్‌తోనూ పాకిస్థాన్ సుదీర్ఘమైన సరిహద్దు ఉంది. మరోపక్క తాలిబన్ల సర్కార్‌తో పోరు సాగిస్తోంది. యెమెన్‌లో ఎలాంటి సైనిక చర్యలో పాల్గొన్నా.. ఇరాన్ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. ఇప్పటికే రెండు సరిహద్దు దేశాలతో ఉద్రిక్తతలు ఉన్నాయి. కొత్తగా ఇరాన్‌తో ఉద్రిక్తతలు అంటే కష్టమే అని పాక్ పాలకులు భయపడుతున్నారు. అందుకనే ఈ ఉద్రిక్తతలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

అంతర్గత పోరు..

దేశంలో షియా వర్గాలపై జరుగుతున్న దాడులతో వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. హూతీలపై ఎటువంటి దాడులు చేపట్టినా స్వదేశంలో తీవ్ర నిరసనలు ఎదురుకావచ్చు. ఇప్పటికే ఉగ్రవాదంతో పాటు వేర్పాటువాదం, సరిహద్దు సమస్యలు ఎదుర్కొంటున్న పాక్‌కు ఇది మింగుడుపడని వ్యవహారమే. అందుకనే దూరంగా ఉంటున్నారు.

1960ల నుంచి ఇదే మాట..

1960ల నుంచి సౌదీని నమ్మించి మోసం చేయడం పాక్‌కు రివాజుగా మారింది. 1969లో దక్షిణ యెమెన్ దళాలు సౌదీలోకి ప్రవేశించాయి. వీరిని వెళ్లగొట్టేందుకు సౌదీకి సాయంగా పాక్ వాయుసేన పరిమిత దాడులు చేసింది. అయితే భూతల పోరాటంలో పాల్గొనలేదు. 1980ల నుంచి రియాద్, ఇస్లామాబాద్‌ల మధ్య స్నేహబంధం బలపడింది. ఆఫ్గాన్ ముజాహిదీన్‌లకు ఆర్థిక వనరులు సౌదీ నుంచి వచ్చేవి. పాక్ తాను కొంత తీసుకొని మిగిలినది ముజాహిదీన్‌లకు అందించేది. 2011లోనూ బహ్రెయిన్‌లో తిరుగుబాటు సందర్భంగా పాక్ దళాల సాయాన్ని సౌదీ అర్థించింది. ఇందుకు గాను కేవలం సైనిక సలహాదారులను మాత్రమే పాక్ పంపింది. 2015లో యెమెన్‌పై సౌదీ నేతృత్వంలో జరుగుతున్న దాడుల్లో పాక్ పాల్గొనబోదని ఆ దేశ పార్లమెంట్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీంతో సౌదీకి మళ్లీ ఆశాభంగమే కలిగింది.

సౌదీ సాయం తీసుకున్న..

సౌదీ అరేబియా సుదీర్ఘకాలంగా పాకిస్థాన్‌కు పలు విధాలుగా ఆదుకుంటోంది. ఈ ఏడాదిలోనే 8 బిలియన్ డాలర్లను సాయంగా అందించింది. అంతకుముందు కాలంలోనూ భారీ సాయం చేసింది. ఎంత సాయం తీసుకున్నా పాక్ తన దుర్నాగబుద్ధి మాత్రం విడిచిపెట్టలేదు అనే దానికి తాజా ఉదంతమే తార్కాణం.

సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

ఉందని చెప్పారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ నది పునరుజ్జీవనం కోసం రూపొందించిన ప్రణాళికలను వివరించారు. డిసెంబర్ 7-9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు. మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడ్డాం

భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా భర్తీ చేసి నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల సేవలను పునరుద్ధరించామని, 90 మంది ఎస్సీ యువతకు కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు, 700 కోయ భారతి టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల పారితోషికాన్ని ఒక పీరియడ్‌కు రూ. 150 నుంచి రూ. 375కు పెంచామని, దీనివల్ల వారు నెలకు గరిష్టంగా రూ. 27,000 అందుకునే అవకాశం కలిగిందని వర్మ తెలిపారు. అలాగే, పోలీస్ కానిస్టేబుల్ ట్రైనీల నెలకు ఇచ్చే స్టైపెండ్‌ను రూ. 4,500 నుంచి రూ. 12,000కు పెంచి, 5,757 మంది యువకుకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యువత సంక్షేమానికే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు దానికి మించి 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వర్మ ప్రశంసించారు. గత 26 నెలల్లోనే పారిశ్రామిక అనుకూల విధానాలతో గూగుల్, గ్రీన్‌కో వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సుమారు రూ. 29 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతానికి అనువైన పరిశ్రమలను నెలకొల్పుతున్నారని అన్నారు. యువత ఉపాధి కోసం లోకేశ్ విదేశీ పర్యటనలు చేస్తుంటే, ప్రతిపక్షాలు కనీస జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచి 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టే స్థాయికి తీసుకొచ్చామని వర్మ వివరించారు. ప్రజలు మరో 15 ఏళ్లు కూటమి పాలనే కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


కొల్లగొడుతున్నారు

చెప్పారు. తద్వారా ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయన్నారు. మాటలు కురదక కుంభకోణాలను వారే బయటపెట్టుకుంటున్నారు. సైట్ విజిట్ సర్టిఫికేట్ రూల్ పేరిట రూ.10 వేల కోట్ల స్కామ్ జరిగింది. సోలార్, జిరెడ్‌కో స్టిక్కర్‌తోపాటు మరో నాలుగైదు కుంభకోణాలు జరిగాయి. ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాం. సింగరేణి కార్మికుల జీవితాలను ఆగం చేస్తున్నారని విచారణ కోరాం. సింగరేణిలో చోరీ జరిగింది.. నువ్వే పట్టుకోవాలని ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఒకరికొకరు కాపాడుకుని.. కమీషన్లు పంచుకునేందుకు సింగరేణిని కొల్లగొడుతున్నారు" కేటీఆర్ ఆరోపించారు.

వన సంరక్షణ సమితులకు

ఎమ్మెల్యే దాట్ల ఆర్థిక ప్రోత్సాహం

మూడు వన సంరక్షణ సమితులకు రూ.15.40లక్షల చెక్కుల పంపిణీ.. పచ్చదనం గ్రామాభివృద్ధికి నిధులు వినియోగించాలని సూచించిన ఎమ్మెల్యే



కాట్రేనికోన, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : అటవీ సంపద పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) సూచించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో తోటలను అభివృద్ధి చేసిన మూడు వన సంరక్షణ సమితులకు రూ.15,40,299 విలువైన చెక్కులను జిల్లా అటవీ శాఖ అధికారి నగిడి నాగేశ్వరరావు సమక్షంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంతో పాటు గ్రామాలకు మరింత ప్రయోజనం చేకూర్చేలా పనిచేయాలన్నారు. అభివృద్ధి చేసిన తోటలను నిరంతరం సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపునకు సమితుల సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండల పరిధిలోని మగసానితిప్ప వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్), మగసానితిప్ప కాలనీ వన సంరక్షణ సమితి, ఖైరవలంక వన సంరక్షణ సమితులకు ఆర్థిక ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే అందజేయడం జరిగిందని జిల్లా అటవీ శాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నగిడి నాగేశ్వరరావు, దాట్ల పవన్, సత్యం, ఇతర కూటమి నాయకులు, వన సంరక్షణ సమితుల ప్రతినిధులు పాల్గొన్నారు.

41వ డివిజన్ కోటిలింగాల పేటలో ఉచిత వైద్య శిబిరం

ప్రారంభించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ పరిధిలోని 41వ డివిజన్ కోటిలింగాలపేట డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న డాక్టర్ అంబేద్కర్ కళా వేదిక వద్ద స్థానిక వైసిపి నాయకుడు వల్లూరి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఎప్పుడూ ప్రజల సంక్షేమం, ఆరోగ్యాన్ని కాంక్షిస్తుందని అందుకే ఎల్లప్పుడూ వారి మధ్యలోనే ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక నాయకులు వల్లూరి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలు, వైద్యులతో కూడా భరత్ రామ్ మాట్లాడారు. ఇటువంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సత్వర వైద్య సేవలు అందుతాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నగరపాలకసంస్థకు జరుగుతున్న ఎన్నికల్లో మంచి పాలకులను ఎన్నుకోవాలని సూచించారు. వైసిపి తరపున పోటీచేస్తున్న మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజల సమస్యలపై పోరాటం చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, వైసిపి నాయకుడు దాసి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

రాజమండ్రి కార్పొరేషన్

ఎన్నికలు జరగవని ముందే చెప్పా

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేదా శ్రీనివాస్‌పై పెండ్యాల కామరాజు వ్యాఖ్యలు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమండ్రి నగరపాలక సంస్థ ఎన్నికలు జరగవని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేదా శ్రీనివాస్ ముందుగానే చెప్పారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్యాల కామరాజు తెలిపారు. గత 20 ఏళ్లుగా ఎన్నికల విశ్లేషణ, గణాంకాల ఆధారంగా మేదా శ్రీనివాస్ చేసిన పలు అంచనాలు నిజమయ్యాయని ఆయన పేర్కొన్నారు. రాజమండ్రి మేయర్ పదవిని ఆశిస్తున్నవారికి ఎన్నికలు వాయిదా పడటం నిరాశ కలిగించిందని కామరాజు వ్యాఖ్యానించారు. నగరపాలక సంస్థ ఎన్నికలు నిలిచిపోవడానికి వెనుక ఎవరున్నారు? ఎవరికి ప్రయోజనం కలిగింది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో నగర ప్రథమ పౌరుడి పదవి ఎస్సీ వర్గానికి దక్కుడం కొందరు నాయకులకు ఇష్టం లేదని, బయటకు మాత్రం ఆ వర్గాల పట్ల అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు కనిపించారని ఆరోపించారు. ఎన్నికలు నిలిచిపోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికలు జరగకపోయినా గోదావరి పుష్కరాలను నిర్వహించగలమనే ధీమా కొందరు నాయకుల్లో కనిపిస్తున్నప్పటికీ, మేయర్ పదవికి సంబంధించిన రాజకీయ పరిణామాలపై ఆందోళన కొనసాగుతోందని అన్నారు. ఎన్నికలపై మేదా శ్రీనివాస్ చేసిన ముందస్తు అంచనా తమ పార్టీ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని పెండ్యాల కామరాజు పేర్కొన్నారు.

ఎడిటర్ వాయిస్

జనసేన వాటా 40.1%..
హీట్ పుట్టిస్తున్న మంత్రి దుర్గేష్ ట్వీట్

మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ వ్యూహాలు రాజకీయాలను రసవత్తరంగా మార్చేస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు బలం ఉన్న చోట పోటీ చేస్తామని, తమ త్యాగాలకు గుర్తింపు ఇవ్వాలని కోరుకుంటూ వచ్చిన జనసేన ఇప్పుడు కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని అమలు చేస్తోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా తాము 40.1 శాతం సీట్లు అడుగుతున్నామని, జనసేన వాటా కింద ఆయా పదవులను వదిలేయాలని మంత్రి కందుల దుర్గేష్ చేసిన ట్వీట్ విస్తృత చర్చకు దారితీస్తోంది. ఇప్పటివరకు కూటమిలో సీట్ల సర్దుబాటుపై ఊహాగానాలు మాత్రమే ప్రచారంలో ఉండగా, మంత్రి కందుల దుర్గేష్ మాత్రం అధికారికంగా ఎక్స్ లో వివరాలు వెల్లడించి మిత్రపక్షం టీడీపీని తీవ్ర ఒత్తిడికి ఉలికిపాటుకు గురిచేశారని అంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 17 కార్పొరేషన్లు, 90 మున్సిపాలిటీలు, 16 నగర పంచాయతీలు, 4843 కార్పొరేటర్, కౌన్సిల్ పదవులు ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. జనసేన వాటా ప్రకారం ఇందులో 40 శాతం పదవులు జనసేనకు దక్కుతాయని మంత్రి ట్వీట్ చేశారు. ఈ పదవులకు తోడుగా స్టాండింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ ఇలా మున్సిపాలిటీల్లో ఉన్న అన్ని పదవుల్లో తమకు వాటా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ఇలా మొత్తం 5,220 పదవులు ఉంటే అందులో తమకు 2091 పోస్టులు కట్టబెట్టాలని స్పష్టం చేస్తూ మంత్రి చేసిన ట్వీట్ హీట్ పుట్టిస్తోంది. జనసేనా వాటా ప్రకారం 17 కార్పొరేషన్లలో 6 మేయర్, అంతే సంఖ్యలో డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వాల్సివుందని మంత్రి స్పష్టం చేశారు.

ఇక 90 మున్సిపాలిటీల్లో 40 శాతం వాటా కింద 38, వైస్ చైర్మన్ పదవులు 41 చొప్పున ఇవ్వాలని జనసేన ప్రతిపాదిస్తున్నట్లుగా చెప్పారు. కొన్ని చోట్ల 40 శాతం, మరికొన్నిచోట్ల 35 శాతం పదవుల వాటా కోరుతున్న జనసేన మొత్తంగా సగటు 40 శాతం దాటకుండా చూసుకుంది. దీనిద్వారా తాము టీడీపీతో సమానంగా పదవులు కోరుకుంటున్నట్లు స్పష్టం చేసిందని అంటున్నారు. ఇదే సమయంలో బీజేపీ కూడా పది శాతం సీట్లు కోరుకుంటుండటం వల్ల టీడీపీ సగం సీట్లకు మాత్రమే పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. కాగా, జనసేన సీట్ల సర్దుబాటు ప్రతిపాదనపై టీడీపీ నేతలు షాక్ కు గురవుతున్నారు. పాత్తు ధర్మమన్న పేరుతో జనసేన స్థాయికి మించి సీట్లు కోరుకుంటోందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో మెజార్టీ ఓటు బ్యాంకు ఉన్న తమ పార్టీతో సమానంగా జనసేన పదవులు కోరుకోవడం కరెక్టు కాదని అంటున్నారు. జనసేన సామర్థ్యానికి తగినట్లు ఆ పార్టీ గెలిచే అవకాశం ఉన్నచోట సీట్లు ఇచ్చేందుకు తమకు అభ్యంతరం లేకపోయినా, బలం లేని చోట కూడా వాటా పేరిట పేచీలకు దిగడంపైనే టీడీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోందని అంటున్నారు. నిజానికి జనసేనలో మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులకు తగిన అభ్యర్థులు చాలా చోట్ల లేరన్న విషయాన్ని కూడా ఆ పార్టీ దృష్టిలో పెట్టుకోవాలని అంటున్నారు. విజయవాడ మేయర్ సీటు కోరుకుంటున్న జనసేన తన అభ్యర్థి కోసం మళ్లీ టీడీపీ నాయకుడు వంగవీటి రాధాకృష్ణను తీసుకుంటోందని, ఇదే పరిస్థితి చాలా చోట్ల ఉందని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో జనసేన బలం పెంచుకోవడం కోసం ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలనే ఆలోచనతో ఎక్కువ సీట్లు అడుగుతోందని, అయితే సరైన అభ్యర్థులు లేకపోతే ప్రత్యక్ష ఎన్నికల్లో నెగ్గుకు రావడం అంత సులువైన విషయం కాదన్న నిజాన్ని జనసేన పెద్దలు పరిశీలించాలని టీడీపీ కేడర్ సూచిస్తున్నారు. మొత్తానికి జనసేన ఆశలు, ప్రతిపాదనలు టీడీపీ అభిష్టానంతోపాటు ఆ పార్టీ నేతలను కంగారెత్తిస్తున్నట్లుగా చెబుతున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

క్రైమ్ వాయిస్

ఆలయంలోకి ఎందుకొచ్చారని నిలదీత

పోలీసులకు ఎస్సీ దంపతుల ఫిర్యాదు – వనపర్తి ఎమ్మెల్యే మేనమామపై కేసు

పెద్దమందడి(వనపర్తి), విశ్వం వాయిస్ న్యూస్ : ఆలయంలోకి ఎందుకొచ్చారంటూ ఎస్సీ దంపతులను నిలదీసిన ఘటన వనపర్తి జిల్లాలో చోటుచేసుకుంది. సోమవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్వగ్రామమైన పెద్దమందడి మండలం మంగంపల్లిలో సోమవారం ఆలయ పునర్నిర్మాణం కోసం పూజలు చేశారు. గ్రామానికి చెందిన దళిత నేత సుధీర్ దంపతులు ఆంజనేయస్వామిని దర్శించుకొని తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మేనమామ వెంకటరామారెడ్డి.. 'ఆలయాన్ని కూలగొడుతున్నాం.. కొత్తది నిర్మించాక వస్తే బాగుండేది, ఇప్పుడు ఎందుకొచ్చారు' అని అడిగారు. సుధీర్ వారనకు దిగి 'గుడి మీదా'? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో అక్కడున్న మిగిలిన వారు సుధీర్ మాటలకు స్పందిస్తూ.. 'మేము చందాలు వేసుకొని ఈ గుడి కట్టించాం. నువ్వు కట్టించలేదు. గుడి ఎండోమెంట్ పరిధిలో ఉంటే వెళ్ల.. నిన్నివరు రమ్మన్నారు. ఇన్ని రోజులు లేనిది ఇప్పుడెందుకొచ్చావు' అంటూ నిలదీశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సుధీర్ దంపతులు మంగళవారం పెద్దమందడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డీఎస్పీ గిరిబాబును వివరణ కోరగా.. వెంకటరామారెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైందని, బాధితుడి ఫిర్యాదు ఆధారంగా విచారణ చేస్తామని వెల్లడించారు.

సహ జీపీఏ హోల్డర్‌కు తెలియకుండా 3 వేల గజాల స్థలం అమ్మకం

నిందితుడికి ముందస్తు బెయిల్‌కు సుప్రీంకోర్టు నిరాకరణ

ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఓ వ్యక్తి హైదరాబాద్ శేరిలింగంపల్లిలోని తన స్థలాన్ని అమ్మిపెట్టే బాధ్యతను ఇద్దరికి అప్పగించి వారి పేరిట సంయుక్త జీపీఏ చేశారు. వారిలోని ఒకరు తన సహ జీపీఏ హోల్డర్‌కు తెలియకుండా స్థలంలోని మెజారిటీ భాగాన్ని 11 సేల్‌డీడ్స్ ద్వారా విక్రయించారు. దీనిపై సహ జీపీఏ హోల్డర్ ఇటీవల ఇచ్చిన ఫిర్యాదుతో సైబరాబాద్ రాజేంద్రనగర్ ఆర్థిక నేరాల విభాగం కె.నర్సింహులు అనే వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో ముందస్తు బెయిల్ కోసం అతను చేసిన ప్రయత్నాలను మంగళవారం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. శేరిలింగంపల్లిలో రెండు సర్వే నంబర్ల పరిధిలో ఉన్న 4,813 చదరపు గజాల స్థలాన్ని విక్రయించే బాధ్యతను నర్సింహులుతోపాటు ఓ మహిళకు అప్పగిస్తూ జాన్సన్ అనే వ్యక్తి 1994లో జీపీఏ చేయించారు. నర్సింహులు... సంయుక్త జీపీఏ హోల్డర్(మహిళ)కు తెలియకుండా, ఆమె సంతకం ఫోర్జరీ చేయించి 2004 ఫిబ్రవరి 21 నుంచి ఏప్రిల్ 17 మధ్యలో 11 సేల్‌డీడ్స్ ద్వారా 3,037 గజాల స్థలాన్ని అమ్మేసి, సొమ్ము చేసుకున్నారు. ఇది తెలిసి 2004 డిసెంబరులో జాన్సన్ జీపీఏను రద్దు చేశారు. నర్సింహులు మోసం కారణంగా తనకు తీరని నష్టం జరిగిందని, అతను విక్రయించిన ఆస్తి విలువ ప్రస్తుతం రూ.22 కోట్లుగా ఉందంటూ జీపీఏ సంయుక్త హోల్డర్(మహిళ) ఫిర్యాదు చేశారు. అయితే 2004లో జరిగిన వ్యవహారంపై ఇప్పుడు పోలీసు కేసు నమోదు చేయడాన్ని ప్రశ్నిస్తూ పిటిషనర్ నర్సింహులు తొలుత హైకోర్టును ఆశ్రయించారు. వయోభారాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. హైకోర్టు అతని పిటిషన్‌ను సెప్టెంబరు 3న కొట్టేసింది. దాన్ని సవాల్‌చేస్తూ అతను సుప్రీంకోర్టును వెళ్లగా... మంగళవారం జస్టిస్ ఎన్‌కే సింగ్, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఇతరుల పేరుతో మోసం చేయడంతోపాటు సంతకాలు ఫోర్జరీచేసిన ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యంకాదని స్పష్టంచేసింది.

పోలీసులపై దాడి ఘటనలో

20 మంది అరెస్టు

ఆదిలాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం వాయిపేట్‌లో పోలీసులపై జరిగిన దాడి ఘటనలో ఇరవై మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆ గ్రామంలో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని ఈ నెల 9న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ కేసులో తదుపరి విచారణ నిమిత్తం వెళ్లిన సీఐ సీహెచ్.రమేశ్, ఏఎస్ఐ బలిరాం నాయక్‌లతోపాటు మరో ముగ్గురు పోలీసులపై గ్రామస్థులు రాళ్లు, కర్రలతో మూకుమ్మడి దాడి చేశారు. ఈ ఘటనను ఎస్పీ అఖిల్ మహాజన్ తీవ్రంగా పరిగణించి విచారణను ముమ్మరం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ వివరాలను పాత్రికేయులకు వెల్లడించారు. దాడికి పాల్పడ్డవారిలో సర్పంచి చిక్రం రాము, పెందూరు మారుతి సహా 20 మందిని సోమ, మంగళవారాల్లో అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో 30 మందికి పైగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారని చెప్పారు.


నిజామాబాద్‌లో రసాయన డబ్బా పేలి

మహిళ దుర్మరణం

నిజామాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : చెత్త సేకరించే మహిళ ఓ రసాయన డబ్బాను తెరిచేందుకు ప్రయత్నించగా..అది పేలి ఆమె దుర్మరణంపాలైన ఘటన నిజామాబాద్ నగరంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు..ధోర్పన్ రూరల్ మండలం అందాపూర్ గ్రామానికి చెందిన అనిత(55) గత కొన్ని రోజులుగా నగరంలో చెత్త సేకరణ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజూ మాదిరిగానే మంగళవారం మిర్చి కాంపౌండ్ వద్ద చెత్త సేకరిస్తుండగా..ఆమెకు నీలం రంగు రసాయన డబ్బా దొరికింది. దాన్ని తెరిచేందుకు ప్రయత్నించగా అది ఒక్కసారిగా పేలి ఆమె శరీర భాగాలు చెల్లాచెదురుగా పడిపోయి మృతి చెందారు. పేలుడు ధాటికి పక్కన ఉన్న భవనం అద్దాలు సైతం ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే నగరంలోని ఖిల్లా ప్రాంతంలో ఓ కార్మికుడు ఇలాగే డబ్బాను తెరిచేందుకు ప్రయత్నించి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

ఫర్నీచర్ గోదాములో భారీగా చెలరేగిన మంటలు

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : టప్పాచబుత్ర సబర్‌నగర్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ఫర్నిచర్ గోదాములో భారీగా మంటలు చెలరేగాయి. రెండు అగ్నిమాపక యంత్రాలతో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది. ఇదే ప్రాంతంలో ఏడాదిలో దాదాపు 10 అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నివాస ప్రాంతాల్లో వాణిజ్య గోదాముల నిర్వహణపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు

కాకినాడ జిల్లా | తూర్పు గోదావరి జిల్లా | డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

గురువారం, 15 అక్టోబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమూజ బద్ధత

www.viswamvoice.com



మండపేట, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో కీలక స్థానాలైన రామచంద్రపురం, మండపేట పురపాలక సంఘాల్లో ఎన్నికల వేడి ఒక్కసారిగా రాజుకుంది. అమలాపురం లోక్‌సభ పరిధిలోని ఈ రెండు నియోజకవర్గాలు జిల్లాల పునర్విభజనలో భాగంగా రామచంద్రపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోకి, మండపేట తూర్పుగోదావరి జిల్లాలోకి వెళ్లినప్పటికీ రాజకీయంగా మాత్రం ఉమ్మడి పంథాలోనే సాగుతున్నాయి. తాజాగా ప్రభుత్వం ప్రకటించిన మున్సిపల్ రిజర్వేషన్లు ఈ రెండు పట్టణాల్లో రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయి. రామచంద్రపురాన్ని బీసీ జనరల్‌గా, మండపేటను జనరల్‌గా ఖరారు చేయడంతో ప్రధాన పార్టీల నాయకుల వ్యూహాలు, ఆశావహుల లెక్కలు తారుమారయ్యాయి.

రామచంద్రపురంలో 30 ఏళ్ల నిరీక్షణ.. చిగురించిన బీసీ ఆశలు

రామచంద్రపురం మున్సిపాలిటీ చరిత్రలో గత 30 ఏళ్లుగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తి చైర్మన్ పీఠాన్ని అధిష్ఠించలేదు. తాజాగా ఈ స్థానం 'బీసీ జనరల్' కావడంతో బీసీ సామాజిక వర్గాల్లో భారీ ఆశలు చిగురించాయి. చారిత్రకంగా ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన శెట్టిబలిజ వర్గ నేతలు రాష్ట్ర మంత్రివర్గంలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం అసెంబ్లీలో కూటమి అధికారంలో ఉండటం, రామచంద్రపురంలో జనసేన పార్టీకి బలమైన పట్టు ఉండటంతో, చైర్మన్ అభ్యర్థిత్వాన్ని జనసేనలోని బీసీ నాయకుడికే కేటాయించాలని ఆ పార్టీ శ్రేణులు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నాయి.

మండపేట 'జనరల్'.. పీఠం కోసం మిత్రపక్షాల పట్టు

మండపేట మున్సిపాలిటీ 'జనరల్' కావడంతో అన్ని సామాజిక వర్గాల నేతలు చైర్మన్ రేసులో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దశాబ్దాలుగా ఇక్కడ కమ్మ సామాజిక వర్గ ఆధిపత్యం కొనసాగుతూ వస్తోంది. అయితే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, మండపేట చైర్మన్ పీఠాన్ని జనసేనకు కేటాయించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇక్కడ జనసేన తరఫున కాపు సామాజిక వర్గానికి చెందిన నేతను చైర్మన్ బరిలో దించేందుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. దీనిపై టీడీపీ, జనసేన, బీజేపీ అధిష్ఠానాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయోనన్న ఉత్కంఠ నెలకొంది. ఆర్థిక భయంతో తగ్గిన సంబరాలు సాధారణంగా రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వచ్చిన వెంటనే ఆశావహుల ఇళ్ల వద్ద బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ సందడి చేయడం ఆనవాయితీ. కానీ రామచంద్రపురం, మండపేట రెండింటిలోనూ అలాంటి ఉత్సాహం మచ్చుకైనా కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో గెలవాలంటే కోట్లలో ఖర్చు చేయాల్సి వస్తుందన్న భయమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. తలకు మించిన ఆర్థిక భారాన్ని మోయలేక చాలామంది సీనియర్ నాయకులు వెనకడుగు వేస్తుండటంతో ప్రచార హోరు మొదట్లోనే స్తబ్ధుగా మారింది.

క్షేత్రస్థాయిలో వైసీపీ బలం.. కూటమికి అగ్నిపరీక్ష

గత ఐదేళ్లుగా ఈ రెండు మున్సిపాలిటీల్లోనూ వైఎస్సార్‌సీపీ చైర్మన్లే అధికారంలో కొనసాగారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించినప్పటికీ, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా వైసీపీ ఓటు బ్యాంకు, బలిదారుల నెట్‌వర్క్ క్షేత్రస్థాయిలో బలంగానే ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. అటు టికెట్ల కేటాయింపులో మిత్రపక్షాల మధ్య సమన్వయం సాధించడం, ఇటు బలమైన వైసీపీ క్యాడర్‌ను ఢీకొట్టడం కూటమి నేతలకు పరీక్షగా మారింది. రిజర్వేషన్ల ఎత్తుగడలు ఫలించి ఏ పార్టీ పీఠాన్ని దక్కించుకుంటుందో తేలాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

తూర్పున 'స్థానిక' సమరానికి రిజర్వేషన్ల వ్యూహం ఖరారు!

21 మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అధ్యక్ష పదవుల కేటాయింపు పూర్తి..

గెజిట్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

నారీమణులకే అగ్రతాంబూలం: జడ్పీటీసీల్లో 11, ఎంపీపీల్లో 11 స్థానాలు మహిళలకే కైవసం

తారుమారైన ఆశావహుల లెక్కలు.. పల్లె పోరుకు క్షేత్రస్థాయిలో ముదలైన రాజకీయ వేడి!

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ బ్యూరో న్యూస్: తూర్పుగోదావరి జిల్లా గ్రామీణ స్థానిక సమరానికి కీలకమైన రంగం సిద్ధమైంది. జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జడ్పీటీసీ) సభ్యుల స్థానాలు, మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) అధ్యక్ష పదవుల రిజర్వేషన్ల ప్రక్రియను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. జిల్లాలోని మొత్తం 21 మండలాలకు సంబంధించిన రిజర్వేషన్ల జాబితాను జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి అధికారికంగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రిజర్వేషన్లలో మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట దక్కింది. మొత్తం 21 స్థానాల్లో 50 శాతానికి పైగా, అంటే చెరి 11 స్థానాలు మహిళలకే దక్కడం విశేషం.

వర్గాల వారీగా స్థానాల కేటాయింపు స్వరూపం

1. జడ్పీటీసీ స్థానాలు (మొత్తం: 21):
- ఎస్సీ మహిళ (3): కోరుకొండ, కపిలేశ్వరపురం, తాళ్లపూడి.
- ఎస్సీ జనరల్ (2): రాజమహేంద్రవరం గ్రామీణం, చాగల్లు.
- బీసీ మహిళ (3): ఉండ్రాజవరం, గోకవరం, రాయవరం.
- బీసీ జనరల్ (2): అనపర్తి, నల్లజర్ల.
- జనరల్ మహిళ (5): రాజానగరం, నిడదవోలు, రంగంపేట, బిక్కవోలు, గోపాలపురం.
- రిజర్వుకానిది / జనరల్ (6): కొవ్వూరు, కడియం, మండపేట, సీతానగరం, దేవరపల్లి, పెరవలి.

2. ఎంపీపీ అధ్యక్ష పదవులు (మొత్తం: 21):
- ఎస్సీ మహిళ (3): కొవ్వూరు, దేవరపల్లి, నల్లజర్ల.
- ఎస్సీ జనరల్ (2): గోపాలపురం, నిడదవోలు.
- బీసీ మహిళ (3): మండపేట, రాజమహేంద్రవరం రూరల్, చాగల్లు.
- బీసీ జనరల్ (2): బిక్కవోలు, కోరుకొండ.
- జనరల్ మహిళ (5): కడియం, సీతానగరం, అనపర్తి, పెరవలి, గోకవరం.
- రిజర్వుకానిది / జనరల్ (6): రాయవరం, తాళ్లపూడి, కపిలేశ్వరపురం, రాజానగరం, ఉండ్రాజవరం, రంగంపేట.

మండలాల వారీగా సమగ్ర రిజర్వేషన్ల వివరాలు (క్ర.సం. । మండలం పేరు । జడ్పీటీసీ స్థానం కేటాయింపు । ఎంపీపీ అధ్యక్ష పదవి కేటాయింపు ।

1 । అనపర్తి । వెనుకబడిన తరగతులకు । రిజర్వుకానిది (స్త్రీలకు) ।

2 । ఉండ్రాజవరం । వెనుకబడిన తరగతులకు (స్త్రీ) । రిజర్వుకానిది ।

3 । కడియం । రిజర్వుకానిది । రిజర్వుకానిది (స్త్రీలకు) ।

4 । కపిలేశ్వరపురం । షెడ్యూల్డు కులములకు (స్త్రీ) । రిజర్వుకానిది ।

5 । కొవ్వూరు । రిజర్వుకానిది । షెడ్యూల్డు కులములకు (స్త్రీ) ।

6 । కోరుకొండ । షెడ్యూల్డు కులములకు (స్త్రీ) । వెనుకబడిన తరగతులకు ।

7 । గోకవరం । వెనుకబడిన తరగతులకు (స్త్రీ) । రిజర్వుకానిది (స్త్రీలకు) ।

8 । గోపాలపురం । రిజర్వుకానిది (స్త్రీలకు) । షెడ్యూల్డు కులములకు ।

9 । చాగల్లు । షెడ్యూల్డు కులములకు । వెనుకబడిన తరగతులకు (స్త్రీ) ।

10 । తాళ్లపూడి । షెడ్యూల్డు కులములకు (స్త్రీ) । రిజర్వుకానిది ।

11 । దేవరపల్లి । రిజర్వుకానిది । షెడ్యూల్డు కులములకు (స్త్రీ) ।

12 । నల్లజర్ల । వెనుకబడిన తరగతులకు । షెడ్యూల్డు కులములకు (స్త్రీ) ।

13 । నిడదవోలు । రిజర్వుకానిది (స్త్రీలకు) । షెడ్యూల్డు కులములకు ।

14 । పెరవలి । రిజర్వుకానిది । రిజర్వుకానిది (స్త్రీలకు) ।

15 । బిక్కవోలు । రిజర్వుకానిది (స్త్రీలకు) । వెనుకబడిన తరగతులకు ।

16 । మండపేట । రిజర్వుకానిది । వెనుకబడిన తరగతులకు (స్త్రీ) ।

17 । రాజమహేంద్రవరం రూరల్ । షెడ్యూల్డు కులములకు । వెనుకబడిన తరగతులకు (స్త్రీ) ।

18 । రాజానగరం । రిజర్వుకానిది (స్త్రీలకు) । రిజర్వుకానిది ।

19 । రాయవరం । వెనుకబడిన తరగతులకు (స్త్రీ) । రిజర్వుకానిది ।

20 । రంగంపేట । రిజర్వుకానిది (స్త్రీలకు) । రిజర్వుకానిది ।

21 । సీతానగరం । రిజర్వుకానిది । రిజర్వుకానిది (స్త్రీలకు) ।

గ్రామసీమల్లో మారిన రాజకీయ సమీకరణాలు!

రిజర్వేషన్ల జాబితా విడుదల కావడంతో మండలాల్లో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. చాలా కాలంగా టికెట్లపై గంపెడాశలు పెట్టుకున్న పలువురు సీనియర్ నేతలకు స్థానాలు మహిళలకు, ఇతర సామాజిక వర్గాలకు కేటాయింపు కావడంతో నిరాశ తప్పలేదు.

- శూన్యహస్తం కేటాయింపులు: ఒకే మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ పదవులు ఒకే వర్గానికి కాకుండా భిన్నమైన సామాజిక సమీకరణాలతో కేటాయింపు జరగడం విశేషం. ఉదాహరణకు నల్లజర్లలో జడ్పీటీసీ బీసీ జనరల్‌కు దక్కగా, ఎంపీపీ ఎస్సీ మహిళకు ఖారారైంది. అలాగే మండపేటలో జడ్పీటీసీ రిజర్వుకానిదిగా ఉండగా, ఎంపీపీ బీసీ మహిళకు కేటాయించారు.

- మహిళల హవా: జిల్లాలోని 21 మండలాల్లో జడ్పీటీసీ స్థానాల్లో 11, ఎంపీపీ పదవుల్లో 11 స్థానాలు మహిళ భాగానికి వేరడంతో క్షేత్రస్థాయి పాలనలో మహిళా నాయకత్వానికి పెద్దపీట పడనుంది.

- పార్టీల్లో మొదలైన కసరత్తు: రిజర్వేషన్ల ప్రకటన వెలువడటంతో ప్రధాన రాజకీయ పార్టీల అధిష్ఠానాలు, నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు గెలుపు గుర్రాల అన్వేషణలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు కొందరు నాయకులు సన్నాహాలు చేస్తుండగా, సామాజిక సమీకరణాలకు అనుగుణంగా కొత్త ముఖాలను తెరపైకి తెచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. తాజా కేటాయింపులతో పల్లె పోరుకు ఎన్నికల శంఖారావం పూరించినట్లయింది.







పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం

అమలాపురం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అమలాపురంలోని గోకలే సెంటర్, బ్యాంక్ స్ట్రీట్‌లో ఉన్న సత్యసాయి కళ్యాణ మండపంలో సత్య కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రారంభించారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా సీరమ్ క్రియాటినిన్, బ్లడ్ యూరియా, సీరమ్ ఎలక్ట్రోలైట్స్, రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటు వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ పరీక్షలపై 50 శాతం రాయితీ కల్పించారు. పోలీసు విధులు నిరంతరం ఒత్తిడితో కూడుకున్నవని, ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమించే సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యతనిస్తోందని,



ఇలాంటి వైద్య శిబిరాలు సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తే, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ షేక్ షాహాజ్ అమ్మద్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, ఆర్ఐ ఫ్రమ్మోనందం, వైద్యులు ఎన్. సత్యప్రసాద్, జి.ఆర్. చైతన్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

15 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన

బస్సు డ్రైవర్‌కు డీటీఓ సత్కారం





అమలాపురం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి 15 మంది ప్రయాణికులతో అమలాపురం వస్తున్న మాన్వి ట్రావెల్స్ బస్సు ముక్కామల--చినలంక రహదారిపై ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. రావులపాలెం వైపు వెళ్తున్న ఓ టిప్పర్‌కు అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం అడ్డురావడంతో, దానిని తప్పించే ప్రయత్నంలో టిప్పర్ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేకులు వేశారు. దీంతో ఎదురుగా వస్తున్న బస్సుకు ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ ఈశ్వరరాజు చాకచక్యంగా బ్రేకులు వేసి వేగాన్ని అదుపు చేస్తూ, బస్సును పక్కనే ఉన్న కాలువ అంచున నిలిపివేశారు. అనంతరం బస్సులోని అత్యవసర ద్వారం ద్వారా 15 మంది ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు. ఆయన సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు డ్రైవర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవింగ్ అంటే కేవలం వాహనాన్ని నడపడం మాత్రమే కాదని, రహదారిపై ఎదురయ్యే అనూహ్య పరిస్థితుల్లో సంయమనంతో, నైపుణ్యంతో వ్యవహరించి ప్రమాదాలు జరగకుండా చూడటమని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై చర్యలు తీసుకోవడంతోపాటు, తమ నైపుణ్యంతో ప్రయాణికుల ప్రాణాలను కాపాడే డ్రైవర్లను గుర్తించి ప్రశంసించడం, సత్కరించడం కూడా తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, వర(ప్రసాద్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులు ఎదగాలి



రాజమహేంద్రవరంలో రాష్ట్రస్థాయి ఉషు పోటీలు ప్రారంభం

రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకుని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులు కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం నగరంలోని చెరుకూరి వీరరాజు సుబ్బలక్ష్మి సమావేశ మందిరంలో తూర్పుగోదావరి జిల్లా ఉషు సంఘం ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి అంతర్జిల్లాల బాలబాలికల జూనియర్ ఉషు పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మాజీ శాసనసభ్యుడు రౌతు సూర్యప్రకాశరావు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్షుడు ఎం. ఆదిశేషు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరుగుతున్న పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 28 నుంచి నవంబరు 2వ తేదీ వరకు చెన్నైలో జరిగే జూనియర్ జాతీయస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. సీనియర్ విభాగంలో డిసెంబరు 8 నుంచి 14వ తేదీ వరకు అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభావంతులు పాల్గొంటారని వివరించారు. రాష్ట్రంలో ఉషు క్రీడకు మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ క్రీడను అభివృద్ధి చేసేందుకు సంఘం ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ సంఘాల సహకారంతో హర్యానా, ఢిల్లీ వంటి రాష్ట్రాల క్రీడాకారులకు టీటూగా ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను తీర్చిదిద్దుతామని చెప్పారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఈ క్రీడలో క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తూర్పుగోదావరి జిల్లా ఉషు సంఘం అధ్యక్షుడు అజ్జరపు వాసు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు రాజమహేంద్రవరం వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా సంఘం ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా ఉషు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. సుందరం మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే పోటీల్లో 20 విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం కార్యదర్శి బి. నరసింహారావు, సంయుక్త కార్యదర్శులు టి. శ్రీనివాసరావు, ఆర్. శివకుమార్, కోశాధికారి కె. వెంకటేష్, పలువురు ప్రముఖులు, క్రీడా ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం



అమలాపురం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అమలాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబెట్టు బాబి అధ్యర్యంలో బాబి నివాసంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. పోటీ చేసే అభ్యర్థునను గురువారం నాటికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సభ్యుడు యార్లగడ్డ రవీంద్ర, పీసీసీ సభ్యుడు మాచవరపు శివన్నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డి నాగేశ్వరరావు, కుడిపూడి శ్రీనివాసరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, రాయుడు వెంకటరమణ, మహబూబ్ షకీల, రాయుడు గంగ భవాని, వాకపల్లి రాంబాబు, దేవరపల్లి రాజేంద్రబాబు, అరిగెల శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఊపిరితిత్తులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న నిశ్శబ్ద మహమ్మారి..

అలర్జీ ముసుగులో ప్రాణాంతక వ్యాధి!

- పావురాల రెట్టలు, మురికి ఏసీ ఫిల్టర్లతో శ్వాసకోశ వ్యవస్థకు తీవ్ర ముప్పు
- సాధారణ జలుబు, దగ్గు అని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం
- మందులు వాడినా ఏమాత్రం తగ్గని దగ్గు, తీవ్రమైన ఆయాసమే ప్రధాన లక్షణాలు
- రోగనిరోధక వ్యవస్థ శక్తిమించితే ఊపిరితిత్తుల్లో వాయు గోళాలు
- వృత్తిపరమైన దుమ్ము, కాలుష్యంతో పొంచి ఉన్న అతి పెద్ద అపాయం
- సకాలంలో వ్యాధిని గుర్తిస్తే నెలాఖరుకల్లా పూర్తి స్థాయి నియంత్రణ
- నిర్లక్ష్యం చేసి మునిగితే ఊపిరితిత్తుల మార్పిడే ఏకైక శరణ్యం
- వృత్తికి తగిన విధంగా రక్షణ మాస్కులు ధరించడం అత్యంత తప్పనిసరి
- హైదరాబాద్ యశోద హైటెక్ సిటీలో శ్వాసకోశ వ్యాధులకు అత్యుత్తమ వైద్య సేవలు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : నిత్యం మనం పీల్చే గాలిలో పొంచి ఉన్న కాలుష్యం, దుమ్ము, రసాయన విషపూరిత శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర దుష్ప్రభావం చూపుతున్నాయి. సాధారణ అలర్జీగా భావించే చిన్న సమస్య చివరకు ప్రాణాంతక 'పైరల్ సెన్సిటివిటీ న్యూమోనైటిస్' (హెచ్‌పీ) వ్యాధిగా మారి ఊపిరితిత్తులను నిర్వీర్యం చేస్తోంది. ఈ ప్రాణాంతక వ్యాధి పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో రాజమహేంద్రవరం స్థానిక హోటల్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ పల్మనాలజీ నిపుణులు గోపీ కృష్ణ ఎడ్లపాటి ఎన్నో కీలక విషయాలు వెల్లడించారు. శ్వాసకోశ వ్యాధుల చికిత్సలో రశాల్లాల అపార అనుభవం, జాతీయ స్థాయిలో విశేష కీర్తి గడించిన గోపీ కృష్ణ ప్రస్తుతం యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీలోని పల్మనాలజీ-2 విభాగాధిపతిగా, క్లినికల్ డైరెక్టర్‌గా, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్‌గా విశేష సేవలందిస్తున్నారు. తన సుదీర్ఘ వైద్య ప్రస్థానంలో అత్యంత సంక్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులను నయం చేసి ఎంతోమంది ప్రాణాలను ఆయన కాపాడారు. మానవ శరీరంలో రోగనిరోధక శక్తి శరీరాంని ప్రతిస్పందించరం వల్లే ఈ హైపర్ సెన్సిటివిటీ న్యూమోనైటిస్ వస్తుందని వైద్యులు సృష్టం చేశారు. గాలి గొట్టాల వివర ఉండే అల్వియోలై అనే గాలి సంచుల చుట్టూ ఉండే సన్నితమైన పొర దెబ్బతినడం వల్ల ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ బారిన పడతారు. వ్యవసాయ పనుల్లో గడ్డి, పుయుగుమందులు వాడే రైతులు, చెక్క పనులు చేసే వడ్రంగులు, డ్రిల్లింగ్ చేసే కార్మికులు తీవ్ర ముప్పున ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, ప్రార్థన మందిరాల వద్ద పెరిగే పావురాల రెట్టలు, ఈకల్లోని సూక్ష్మక్రిములు, చెక్కర కర్మాగారాల్లో వెలువడే మొలాసిస్ ఘాటు వాసనలు, ఇళ్ల మరియు కార్యాలయాల్లో శుభ్రం చేయని ఎయిర్ కండిషనర్లు, ఎయిర్ ప్యూరిఫైయర్ల ఫిల్టర్లలో పేరుకుపోయే ఫంగస్ ద్వారా ఈ వ్యాధి వేగంగా వ్యాపిస్తుంది. భవన నిర్మాణ కూలీలు, పెయింటర్లు సైతం పదేపదే ఈ కలుషిత గాలిని పీల్చడం వల్ల శ్వాసకోశాలు గట్టిపడి పనికిరాకుండా పోతాయి. సాధారణ జలుబు, దగ్గు, ఊపునం వంటి సమస్యలు మందులు వాడితే నయమవుతాయి, కానీ ఈ హెచ్‌పీ వ్యాధిగ్రస్తుల్లో రోజురోజుకూ దగ్గు, కఫం పెరగడంతో పాటు చిన్నపాటి నడకకే విపరీతమైన ఆయాసం వస్తుంది. చాలామంది దీనిని సాధారణ అలర్జీగా పొరబడి స్వీయ వైద్యం చేసుకుంటూ, అయయాలు పూర్తిగా దెబ్బతిన్న తర్వాత్తే నిపుణులను ఆశ్రయిస్తున్నారని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు గని కార్మికులు, రోడ్డు నిర్మాణ కూలీల్లో ఊపిరితిత్తుల కింది భాగం దెబ్బతింటే, హెచ్‌పీ వ్యాధిగ్రస్తుల్లో పై భాగం ఎక్కువగా దెబ్బతింటుంది. ఈ వ్యత్యాసాన్ని కచ్చితంగా గుర్తించడానికి అధునాతన వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి. హై రిజల్యూషన్ సీటీ స్కాన్, లంగ్ ఫంక్షన్ టెస్ట్, హెచ్‌పీ స్పెసిఫిక్ రక్తపరీక్షల ద్వారా వ్యాధి తీవ్రతను అంచనా వేయవచ్చు. అత్యంత క్లిష్టమైన సందర్భాల్లో మాత్రమే క్రయో లంగ్ బయాప్సీ అనే అధునాతన విధానం ద్వారా కణజాలాన్ని సేకరించి వ్యాధిని నిర్ధారిస్తారు. నిరంతర కఫాసం, తగ్గని దగ్గు ఉంటే శ్వాసవ్యవస్థ నిపుణులతో, ప్రమఖస్థాయి వైద్య సమన్వయం, అత్యాధునిక సౌకర్యాలు పరిజ్ఞానంతో యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ ఊపిరితిత్తుల వ్యాధులకు అత్యుత్తమ చికిత్సను అందిస్తూ రోగులకు కొండంత అండగా నిలుస్తోంది. మరిన్ని వివరాలకు 040-45674567 నంబరును సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాయికిరణ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి గెలుపే లక్ష్యంగా

ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలి : బత్తుల

రాజమహేంద్రవరం పార్లమెంట్‌లోని నాయకులకు దిశా నిర్దేశం



కోరుకొండ, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం గాదరాడ ఓం శివశక్తి పీఠం,శంబాలా నగరం కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నాయకుల "ఆత్మీయ సమావేశం" నిర్వహించారు.ఈ సమావేశానికి రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, రాజానగరం, అనపర్తి, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గ లకు సంబంధించి పార్టీ నియమించిన సమన్వయకర్తలు,నిర్వాహక దళ్, సపోర్టింగ్ టీమ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ పార్టీ కోసం మొదటి నుంచి అంకితభావంతో పనిచేస్తున్న, సామాన్య కార్యకర్తలను, సైనికులను పవన్ కళ్యాణ్ ఎల్లవ్వుడూ గుర్తించి, తగిన గౌరవం ఇస్తార న్నారు.పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు సమన్వయకర్తలు, నిర్వాహక దళ్, సపోర్టింగ్ టీమ్ సభ్యులు బక్కమత్యంగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల్లో మంచి పేరుండి, సేవా దృక్పథం కలిగి, పవన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లగల వ్యక్తుల వివరాలను, సమగ్ర సమాచారాన్ని (డేటాను) సిద్ధం చేయాలన్నారు.రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల నాయకులు, సీనియర్లు కలిసికట్టుగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తివి రామారావు,అత్తి సత్యనారాయణ, వై శ్రీను, ప్రియ సౌజన్య, గంటా స్వరూపదేవి,దిరిసిన ఫాతిమా రాణి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా ఖైదీలకు క్షయ, కుష్ఠు వ్యాధి నిర్ధారణ పరీక్షలు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరంలోని ప్రత్యేక మహిళా కారాగారంలో ఖైదీలకు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. క్షయ, కుష్ఠు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి. కోమల పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో ఖైదీలకు క్షయ, కుష్ఠు వ్యాధులతో పాటు చర్మ సంబంధిత సమస్యలను గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేశారు. వ్యాధుల లక్షణాలను ముందుస్తుగా గుర్తించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. డాక్టర్ సౌమ్య, డాక్టర్ హారికతో పాటు సుమారు 20 మంది సాంకేతిక సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. వ్యాధి నిర్ధారణ కోసం చేతితో తీసుకెళ్లగల ఎక్స్‌రే యంత్రాన్ని వినియోగించారు. కఫ నమూనాల సేకరణకు అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తగిన సూచనలు చేశారు. క్షయ, కుష్ఠు వ్యాధులను తొలిదశలోనే గుర్తించి చికిత్స పొందడం ద్వారా ఆరోగ్య సమస్యలను నియంత్రించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. ఖైదీలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా సహకరించాలని కోరారు. ఈ వ్యాధులపై అవగాహన పెంపొందించేందుకు వైద్య సిబ్బంది సూచనలు అందించారు. శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రత్యేక మహిళా కారాగార పర్యవేక్షణాధికారి సి.హెచ్. వసంతకుమారికి వైద్యాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఇందిరా భారతి రాయ్, కారాగార అధికారి పి. పావని, ఉప కారాగార అధికారి బి. నాగమణి, ఇతర వైద్య, కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

నవంబరు 6లోగా ఉపాధ్యాయ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో సాధారణ నివాసులుగా ఉంటున్న అర్హులైన ఉపాధ్యాయులు నవంబరు 6వ తేదీలోగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు నిర్ణీత దరఖాస్తు ఫారం-19ను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో నగరపాలక సంస్థ కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో సమర్పించాలని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నవంబరు 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని, అదే తేదీ నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని వెల్లడించారు. డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పాలిటెక్నిక్ శిక్షణ సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అయితే పాక్షిక కాల ప్రాతిపదికన పనిచేసేవారు అర్హులు కాదన్నారు. గత ఆర్థిక్లో మాధ్యమిక విద్యాస్థాయికి మించిన విద్యాసంస్థల్లో కనీసం మూడేళ్లపాటు పనిచేసిన ఉపాధ్యాయులు అర్హులని పేర్కొన్నారు. గతంలో ఉపాధ్యాయ ఓటు హక్కు కలిగి ఉన్నవారు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటరు నమోదు చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు.

శిబిరం ఉద్దేశాన్ని సంక్షిప్తం చేయండి
వైద్య పరీక్షల వివరాలు ముందుకు తెచ్చండి
పునరుక్తి ఉన్న వాక్యాలు తొలగించండి

కాకరాపల్లి కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు

శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు






కోటనందూరు, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనముగా శరన్నవరాత్రి మహోత్సవములు జరుగుచున్నవి. ఈరోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గొల్లపల్లి వెంకటేష్ హేమ దంపతులు యజ్ఞ శేఖర్ లావణ్య దంపతులచే ఉదయం గణపతి పూజ, పంచామృత అభిషేకములు, అలంకరణ, హారతి అనంతరం భక్తులకు అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. అనంతరము సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఆలయంలో ఘనంగా నవరాత్రి వేడుకలు జరుగుతున్నాయని ఈరోజు అమ్మవారు స్త్రీ శక్తి స్వరూపిణి మహా చండీ దేవిగా దర్శనం ఇచ్చారని, ఈ రూపంలో పూజించడం వలన శత్రుసంహారము, ధర్మ పరిరక్షణ, దుష్టశక్తులపై విజయం వరిస్తుందని, మహా చండీ దేవి ని సర్వ దేవతా స్వరూపిణి రూపంలో ఉన్న అమ్మవారిని మనస్ఫూర్తిగా స్మరిస్తే సమస్త దైవశక్తులు అనుగ్రహము లభిస్తాయని భక్తితో ఆరాధిస్తే ఆత్మవిశ్వాసము పెరుగుతుందని విద్యా కీర్తి ఐశ్వర్యం సిద్ధిస్తాయని జీవితంలో అద్దంకులు అధిగమించే శక్తులు లభిస్తాయని బాధలు తొలగి చేపట్టిన పనులలో విజయం కలిగి సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. సాయంత్రం శ్రీ మహా చండీ దేవి అమ్మవారికి హోమం నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమానికి హాజరవుతున్న ప్రతి ఒక్కరికి చైర్మన్ నాగేశ్వరరావు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

లైసెన్సులు లేకుండా

బాణసంచా తయారు చేస్తే కఠిన చర్యలు



కాకినాడ రూరల్, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : లైసెన్సులు లేకుండా బాణసంచా తయారు చేసినా, అనుమతులు లేకుండా విక్రయాలు సాగించినా కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ రూరల్ ఎమ్మార్వో ఎస్ పోతురాజు హెచ్చరించారు. బుధవారం తనిఖీల అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా బాణసంచా తయారు చేస్తున్నట్లు గుర్తిస్తే పోలీసుల ద్వారా అరెస్టు సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల పరిధిలో గతంలో బాణసంచా తయారీకి సంబంధించిన రెండు ప్రస్తుతం తమ పరిధిలో అనుమతుల్లేకుండా బాణసంచా తయారీ జరగకుండా పర్యవేక్షిస్తున్నామని వివరించారు. తూరంగి, కొవ్వూరు, గంగనపల్లి గ్రామాల్లో బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీల్లో పోలీసు, అగ్నిమాపక శాఖలతో పాటు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. లైసెన్సుల పునరుద్ధరణ అంశంపై అక్రమంగా బాణసంచా తయారు చేసినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పోలీసుల ద్వారా అరెస్టు చేయిస్తామని హెచ్చరించారు. నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి రూ.2 లక్షల జరిమానా విధించే అంశాన్ని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా అనుమతులు లేని తయారీ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సామర్లకోట 32 వార్డుల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సీఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం
- పార్టీ కేడర్ సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప, పార్టీ పరిశీలకులు కుడిపూడి సత్తిబాబు



సామర్లకోట, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని సామర్లకోటలో 32 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుకు నిమ్మకాయల రంగనాథ్, పెద్దాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, , పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించి, స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఎదురైన న్యాయపరమైన, చట్టపరమైన సవాళ్లను అధిగమించి బీసీలకు రాజకీయంగా న్యాయం చేయాలనే దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న సమయంలో బీసీల సంక్షేమాన్ని విస్మరించిన వైఎస్సార్సీపీ నాయకులు నేడు బీసీలపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. బీసీలకు నిజమైన న్యాయం చేయాలంటే ఆవరణలో నిర్ణయాలు తీసుకోవాలని, కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రజల మద్దతుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల నుంచి ఇన్చార్జులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్‌లో జట్ల శివశంకర్, గ్రంథి దుర్గారావుకు ఘన సన్మానం

హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో విశేష కృషికి గుర్తింపు.. ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా అవసరమని వివరించిన అడ్వైజర్ జట్ల శివశంకర్



కాకినాడ, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ కాకినాడ బ్రాంచ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ జట్ల శివశంకర్, ఎస్‌బీఐ మేనేజర్ గ్రంథి దుర్గారావులను ఘనంగా సన్మానించారు. హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి, సంస్థ ప్రతినిధులు ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా పాల్గొన్నారు.

జట్ల శివశంకర్, గ్రంథి దుర్గారావుకు ప్రత్యేక గౌరవం

గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ జట్ల శివశంకర్‌ను ప్రశంసాపత్రంతో సత్కరించగా, ఎస్‌బీఐ మేనేజర్ గ్రంథి దుర్గారావును కూడా ఘనంగా అభినందించి సన్మానించారు. కస్టమర్లకు సేవలందించడం, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై అవగాహన కల్పించడం, ఆరోగ్య బీమా సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతినిధుల పాత్రను ఈ సందర్భంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జోన్ ప్రెసిడెంట్ కే.ఎన్. కృష్ణ, ట్రైనర్ పి. బాలాజీ ప్రసాద్, కాకినాడ క్లాంచ్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్ గ్రంథి దుర్గారావు, అడ్వైజర్ జట్ల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్ అవసరం: జట్ల శివశంకర్

ఈ సందర్భంగా అడ్వైజర్ జట్ల శివశంకర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి కుటుంబం ఆరోగ్య బీమా గురించి తప్పనిసరిగా ఆలోచించాలని సూచించారు. అనారోగ్యం ఎప్పుడు వస్తుందో, ఆసుపత్రిలో ఎంత ఖర్చు అవుతుందో ముందుగా చెప్పలేమని, తీవ్రమైన అనారోగ్యం లేదా ప్రమాదం సంభవించినప్పుడు వైద్య ఖర్చులు కుటుంబ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపవచ్చని వివరించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం పొదుపు చేయడంతోపాటు, అనుకోని వైద్య ఖర్చులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. తగిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే, దాని నిబంధనలు, కవరేజ్ పరిమితులకు లోబడి అన్ని కలిగిన వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.

హెల్త్ ఇన్సూరెన్స్ ఎందుకు అవసరం?

– ఆర్థిక భద్రత: అనుకోని ఆసుపత్రి ఖర్చుల వల్ల కుటుంబ పొదుపులకు కలిగే భారాన్ని తగ్గించుకోవచ్చు.

– కుటుంబ రక్షణ: వ్యక్తిగత పాలసీ లేదా ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీ ద్వారా అవసరాలకు తగిన బీమా రక్షణను పరిశీలించవచ్చు.

– క్యాష్‌లెస్ వైద్యం: పాలసీ నిబంధనలకు అనుగుణంగా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందే అవకాశం ఉంటుంది.

– ముందస్తు ప్రణాళిక: ఆరోగ్యంగా ఉన్నప్పుడే పాలసీ గురించి తెలుసుకొని నిర్ణయం తీసుకోవడం మంచిది.

– ఆరోగ్యంపై అవగాహన: పాలసీ కవరేజ్, వెయిటింగ్ పీరియడ్లు, మినహాయింపులు తెలుసుకోవడం ద్వారా అవసరమైన సమయంలో మెరుగైన నిర్ణయం తీసుకోవచ్చు.

పాలసీ తీసుకునే ముందు జాగ్రత్తలు

హెల్త్ ఇన్సూరెన్స్ ఎంపిక చేసుకునేటప్పుడు కేవలం తక్కువ ప్రీమియం ఆధారంగా నిర్ణయం తీసుకోకూడదని శివశంకర్ సూచించారు. పాలసీ కవరేజ్ ఎంత, ఏ ఆసుపత్రుల్లో క్యాష్‌లెస్ సదుపాయం ఉంది, వెయిటింగ్ పీరియడ్ ఎంత, కో-పేమెంట్ నిబంధనలు ఏమిటి, ముందుగా ఉన్న వ్యాధులకు ఎలాంటి నిబంధనలు వర్తిస్తాయి, ఏ చికిత్సలకు మినహాయింపులు ఉన్నాయి అనే విషయాలను పూర్తిగా తెలుసుకోవాలని వివరించారు. ప్రతి కుటుంబం తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ సభ్యుల సంఖ్య, ఆర్థిక స్థితిని బట్టి సరైన పాలసీని ఎంచుకోవాలని తెలిపారు. పాలసీ తీసుకునేటప్పుడు ఆరోగ్య వివరాలను నిజాయితీగా వెల్లడించి, నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు.

ప్రజలకు బీమా అవగాహన కల్పించడమే లక్ష్యం

హెల్త్ ఇన్సూరెన్స్ అనేది కేవలం పాలసీ కొనుగోలు చేయడం మాత్రమే కాదని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ ఆర్థిక భద్రతకు తోడ్పడే ముందస్తు ప్రణాళిక అని ఈ సందర్భంగా వివరించారు. ప్రజలకు సరైన సమాచారం అందించి, వారి అవసరాలకు తగిన పాలసీ ఎంపికలో అవగాహన కల్పించడం బీమా రంగ ప్రతినిధుల ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడం, బీమా ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, నమ్మకంతో కూడిన సేవల ద్వారా సంస్థ అభివృద్ధికి కృషి చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

ప్రతినిధుల్లో సూతనోత్సాహం

100 మందికి పైగా పాల్గొన్న ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రతినిధుల కృషిని గుర్తించి గౌరవించడం ద్వారా మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. “ఆరోగ్యం మన సంపద.. కుటుంబం మన బాధ్యత.. అనుకోని వైద్య ఖర్చులకు ముందస్తు ప్రణాళిక అవసరం. ప్రతి కుటుంబం హెల్త్ ఇన్సూరెన్స్ గురించి తెలుసుకొని, తమ అవసరాలకు తగిన బీమా రక్షణను ఎంచుకోవాలి” అనే సందేశంతో కార్యక్రమం ప్రాధాన్యతను చాటిచెప్పారు.

72 డివిజన్ల పునర్వ్యవస్థీకరణ పారదర్శకంగా జరగాలి

కొంతమూరు, కోలమూరు, రాయుడుపాక గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేయాలి
కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన సీపీఎం, కాంగ్రెస్ నేతలు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని 72 డివిజన్ల పునర్వ్యవస్థీకరణను శాస్త్రీయంగా, పారదర్శకంగా చేపట్టాలని సీపీఎం, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్, కాంగ్రెస్ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ టికే విశ్వేశ్వర్ రెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళిధర్ మీడియాతో మాట్లాడారు. నగరపాలక సంస్థ ఎన్నికలను స్వాగతిస్తున్నామని, అయితే వార్డుల విభజనలో ప్రజలకు ఎలాంటి అయోమయం లేకుండా స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని కోరారు. ప్రస్తుతం 72 డివిజన్లకు సంబంధించిన సౌత్, నార్త్, ఈస్ట్, వెస్ట్ ప్రాంతాల వారీగా వివరాలు ఇచ్చినప్పటికీ, ప్రతి డివిజన్‌కు సంబంధించిన మ్యాపులు, వీధుల సరిహద్దులు, డోర్ నంబర్లు, ఓటర్ల సంఖ్య, జనాభా వివరాలను పూర్తిస్థాయిలో వెల్లడించలేదని నాయకులు పేర్కొన్నారు. గతంలో వార్డుల పునర్వ్యవస్థీకరణ సమయంలో ఏ వీధి ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఏ వార్డులో ఉంటుందో స్పష్టంగా వివరించేవారని గుర్తుచేశారు. ఈ నెల 8వ తేదీనే సీపీఎం పార్టీ అభ్యంతరాలను లేఖ రూపంలో అందజేసినా, ఇప్పటివరకు పూర్తి సమాచారం ఇవ్వలేదని తెలిపారు. వివరాలు లేకుండా ప్రజలు, రాజకీయ పార్టీలు తమ అభ్యంతరాలను సమగ్రంగా ఎలా తెలియజేయగలరని ప్రశ్నించారు. అన్ని పార్టీలకు పూర్తి వివరాలు అందజేసి, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నగరానికి అత్యంత సమీపంలో ఉన్న కొంతమూరు, కోలమూరు, రాయుడుపాక గ్రామాలను కార్పొరేషన్ పరిధిలోకి తీసుకురాకుండా, దూరంగా ఉన్న ప్రాంతాలను విలీనం చేయడం శాస్త్రీయమైన విధానం కాదని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. దూర ప్రాంతాల్లోని గ్రామాలను కలుపుతూ, నగరానికి ఆనుకుని ఉన్న గ్రామాలను మినహాయించడం వల్ల రాజకీయ ఉద్దేశాలపై అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంలో ఉన్న సందేహాలను సంబంధిత అధికారులు నివృత్తి చేయాలని, ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కొంతమూరు, కోలమూరు, రాయుడుపాక గ్రామాలను వెంటనే నగరపాలక సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మూడు గ్రామాలను మినహాయించకుండా, మిగిలిన ప్రాంతాలతోపాటు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, మురుగునీటి శుద్ధీకరణపై కూడా నాయకులు స్పందించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను త్వరితగతిన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నగరంలో రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి ఖర్చు చేసిన నిధుల వివరాలు చెప్పడమే అభివృద్ధి కాదని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే పనులు చేపట్టాలని సూచించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు ఇండియా కూటమిగా ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికతోపాటు మేయర్ అభ్యర్థిని కూడా మూడు పార్టీల నేతలు చర్చించి ఉమ్మడిగా నిర్ణయిస్తారని వెల్లడించారు. 72 డివిజన్లతో ఎన్నికలను స్వాగతిస్తున్నామని, అయితే పునర్వ్యవస్థీకరణ న్యాయబద్ధంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

అభివృద్ధి పథంలో మరో ముందడుగు

మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి - రూరల్ నియోజకవర్గంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు
22.50 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు : అభివృద్ధే తన ధ్యేయమన్న ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : అభివృద్ధి పథంలో రూరల్ నియోజకవర్గం ముందుకు వెళుతుందని, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. తాడోపేని స్థానిక ఐ.ఎల్.టి.డి జంక్షన్ వద్ద నిధులు 12 కోట్ల రూపాయలతో రైల్వే గూడ్స్ షెడ్ నుండి ఐ.ఎల్.టి.డి ఫ్లైఓవర్ మరియు రివర్స్ డిటెక్ట్ నుండి ధవళేశ్వరం సాయిబాబా ఆలయం వరకు నూతనంగా నిర్మించే స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన, పిఠింగొయ్య పంచాయితీ నందు 3.40 కోట్ల రూపాయలతో వివిధ ప్రాంతాల్లో సి.సి రోడ్లు, సి.సి డ్రైనేజీలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు శ్రీరామ్ నగర్ వద్ద శంకుస్థాపన, అదే గ్రామంలో మమత కాలనీ నందు రూ నిధులు 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, సాటిలైట్ సిటీ గ్రామంలో రుద నిధులు 31 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే సిసి డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన, కాకేరు గ్రామంలో 3.04 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ ప్రారంభోత్సవం, అదే గ్రామంలో మిలటరీ కాలనీ నందు రుదా నిధులు 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రైనేజ్ ప్రారంభోత్సవం, హుకుంపేట గ్రామం, వరలక్ష్మి కాలనీ నందు రుదా నిధులు 30 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, బొమ్మూరు గ్రామంలో రుదా నిధులు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శివాలయం వీధి సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, ధవళేశ్వరం గ్రామంలో సాయిబాబా ఆలయం ఎదురుగా రూరల్ శాసనసభ్యుల గోరంట్ల బుచ్చయ్య చౌదరి సొంత నిధులు 4.80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీ విఘ్నేశ్వర రజక అభివృద్ధి సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ల వాసుదేవ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కుమ్మర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టరు పందరి అప్పారావు, రాష్ట్ర డైరెక్టరు యసపు యేసు, మర్ల మణి, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, తలారి మూర్తి, పుక్కళ్ల రాజు, కామిని భాస్కర్ చౌదరి, ఇళ్ల ఆనంద రావు, శీలం గోవింద్, రొంపిచర్ల ఆంటోని, దుర్గుపూడి రమేష్, బొప్పన నానాజీ, పెండ్యాల రామకృష్ణ, ఉండవల్లి బంగారురాజు, తాడేపల్లి నాగరాజు, సయ్యద్ ఉమర్, పల్లి సాయి, మట్ట క్రీస, వడ్ల మహేష్, బొప్పన నాగేశ్వరరావు, బొప్పన శీను, నిగ్గినకోళ్ల సత్తిబాబు, కోరాడ వెంకటేష్, ఎమ్మెస్సార్ క్రీస, మర్ల దొరబ్బాయి, అంబటి క్రీను, కసిరెడ్డి దుర్గాప్రసాద్, కావ క్రీను, కందిరిల్లి సత్తిబాబు, చిచ్చారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తక్షణం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి..

స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల - కొవ్వూరు, నిడదవోలు, మండపేట మున్సిపాలిటీల్లో 96 వార్డులకు ఎన్నికలు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఒకే విడతలో.. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహణ

మున్సిపాలిటీలకు అక్టోబర్ 28న పోలింగ్.. అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు : జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం (14.10.2026) షెడ్యూల్ విడుదల చేసిందని తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్లు జారీ చేసిందని, ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో మూడు మున్సిపాలిటీల్లో ఎన్నికలు, 21 రూరల్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు, ఎంపీపీ లకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ లో భాగంగా దశల వారీగా నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని కొవ్వూరు, నిడదవోలు, మండపేట మున్సిపాలిటీల్లో రెండో సాధారణ ఎన్నికలు నిర్వహించనున్నారు. కొవ్వూరు మున్సిపాలిటీలో 28 వార్డులు, నిడదవోలులో 32 వార్డులు, మండపేటలో 36 వార్డులు కలిపి మొత్తం 96 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, పోలింగ్, ఓట్ల లెక్కింపు తదితర కార్యక్రమాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామన్నారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

మున్సిపాలిటీలకు సంబంధించి అక్టోబర్ 14న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అక్టోబర్ 16న రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటీసు జారీ చేస్తారు. అక్టోబర్ 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థుల ఉపసంహరణకు అక్టోబర్ 21 చివరి తేదీ కాగా, అదే రోజున పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, అవసరమైతే అక్టోబర్ 29న రీపోలింగ్ నిర్వహిస్తారు. అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఒకే విడతలో

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ) ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికలకు అక్టోబర్ 19న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అక్టోబర్ 21న ఎన్నికల నోటీసు జారీ చేసి, అక్టోబర్ 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 25న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్ల పరిష్కారం, అక్టోబర్ 27న అభ్యర్థుల ఉపసంహరణతో పాటు తుది అభ్యర్థుల జాబితా ప్రకటన జరుగుతాయి. నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 4న అవసరమైతే రీపోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన నిర్వహిస్తారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో

గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడతకు నవంబర్ 13న, రెండో విడతకు నవంబర్ 16న, మూడో విడతకు నవంబర్ 19న ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల చేస్తారు.

మొదటి విడతలో నవంబర్ 15న ఎన్నికల నోటీసు, నవంబర్ 17 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 18న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 19న అప్పీళ్ల పరిష్కారం, నవంబర్ 21న అభ్యర్థుల ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన, నవంబర్ 26న పోలింగ్, నవంబర్ 27న అవసరమైతే రీపోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరుగుతాయి.

రెండో విడతలో నవంబర్ 18న ఎన్నికల నోటీసు, నవంబర్ 20 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 21న పరిశీలన, నవంబర్ 22న అప్పీళ్ల పరిష్కారం, నవంబర్ 24న ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, నవంబర్ 29న పోలింగ్, నవంబర్ 30న అవసరమైతే రీపోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన చేవదతారు.

మూడో విడతలో నవంబర్ 21న ఎన్నికల నోటీసు, నవంబర్ 23 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 24న పరిశీలన, నవంబర్ 25న అప్పీళ్ల పరిష్కారం, నవంబర్ 27న ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, డిసెంబర్ 2న పోలింగ్, డిసెంబర్ 3న అవసరమైతే రీపోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరుగుతాయి.

"పరోక్ష ఎన్నికల షెడ్యూల్"

పట్టణ స్థానిక సంస్థల్లో పరోక్ష ఎన్నికలకు అక్టోబర్ 28న, ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు నవంబర్ 3న, గ్రామ పంచాయతీల మూడు విడతలకు వరుసగా నవంబర్ 13, 16, 19 తేదీల్లో నోటిఫికేషన్లు విడుదల చేస్తారు. సభ్యులకు నోటీసులు అందజేసి ప్రత్యేక సమావేశాల ద్వారా పరోక్ష ఎన్నికలు నిర్వహిస్తారు. పట్టణ స్థానిక సంస్థల్లో నవంబర్ 5న, ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు నవంబర్ 11న, గ్రామ పంచాయతీల మూడు విడతలకు వరుసగా నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. అవసరమైతే వరుసగా నవంబర్ 6, 12, 27, 30, డిసెంబర్ 3 తేదీల్లో తదుపరి తేదీల్లో ప్రక్రియ కొనసాగుతుంది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నియమావళి అమల్లో ఉంటుందని, సంబంధిత అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి

రూ.100 కోట్లతో న్యాయవాదులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం మంజూరు చేయాలి

న్యాయవాదులకు, వారి కుటుంబాలకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలి

వైయస్సార్ సీపీ లీగల్ సెల్ మాజీ అధికారి ప్రతినిధి పివిఎస్‌బి రాజు డిమాండ్



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : ఇటీవల కాలంలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ న్యాయవాదులపై దాడులు ఎక్కువైపోయాయని వాటిని అరికట్టాలని వైయస్సార్ సీపీ లీగల్ సెల్ మాజీ అధికారి ప్రతినిధి పివిఎస్‌బి రాజు డిమాండ్ చేశారు. సోమవారం రాజమండ్రి రాజమండ్రి బార్ అసోసియేషన్ హాల్ వద్ద న్యాయవాదుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ మాజీ అధికారి ప్రతినిధి పి వి వి ఎస్ బి రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శీతాకాల సమావేశంలో న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. న్యాయవాదుల పై దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయవాదులకు రక్షణ చట్టం కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని అన్నారు. న్యాయవాదులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించారని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు రూ 100 కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు రూ 5 వేల స్టైఫండ్ మంజూరు చేయాలని కోరారు. న్యాయవాదులకు, వారి కుటుంబాలకు రూ 25 లక్షలు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ లీగల్ సెల్ మాజీ అధికారి ప్రతినిధి పి వి వి ఎస్ బి రాజు , సాదిక్ హుస్సేన్, చందాని చినబాబు, రూప రాజేశ్వరి, గుళ్ళ ఏడుకొండలు, బీర అరుణ్ కుమార్, పి. నానిని రమ్య, ఎం. వెంకటేశ్వరరావు, కిసురాజు, సుమన్ పాల్, రామారావు చౌదరి, బత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

నాపై దుష్ప్రచారం ఆపాలి

వివాదానికి రాజకీయ రంగు పులమడం తగదు - వాస్తవాలు తెలుసుకుని వార్తలు ప్రచురించాలి

గొడవలు పెట్టుకోవడం నా స్వభావం కాదు: వాసిరెడ్డి బాబి



రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : తనపై నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేయడం ఆపాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, మాజీ ఉపమేయర్ వాసిరెడ్డి రాంబాబు కుమారుడు వాసిరెడ్డి బాబి కోరారు. ఇటీవల జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. సోమవారం రాజమహేంద్రవరం పత్రికా విలేకరుల సంఘంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో తన సోదరి నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లో గొడవ జరుగుతోందని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ జరిగిన పరిణామాలను పూర్తిగా తెలుసుకోకుండా తనపై ఆరోపణలు చేయడం తగదన్నారు. వెంకట రామదాసు మాజీమంత్రి చేగొండి హరిరామజోగయ్య కుమారుడనే విషయం తనకు తెలియదని, ఆయన తొలుత తనపట్ల దురుసుగా వ్యవహరించారని పేర్కొన్నారు.

సమాజ శ్రేయస్సులో మీడియా కీలకం..

నగరానికి కేటాయించిన నిధుల్లో మొదటి 10 లక్షలు ప్రెస్ క్లబ్ భవనం ఆధునీకరణకు మంజూరు పత్రాలను కార్యవర్గానికి అందజేసిన ఎమ్మెల్యే

ప్రెస్ క్లబ్ వద్ద అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపన - పాల్గొన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు





రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : సమాజాభివృద్ధిలో మీడియా కీలకమని, అందుకే మీడియా ప్రతినిధులకు ప్రధాన వేదికైన ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఆధునికీకరణకు నగర అభివృద్ధి నిమిత్తం కోటాగా ప్రభుత్వం తనకు కేటాయించిన నిధుల్లో తొలుతగా రూ. 10 లక్షలు ప్రెస్ క్లబ్ భవన ఆధునికీకరణకు మంజూరు చేసినట్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) వెల్లడించారు. స్థానిక ప్రెస్ క్లబ్ భవనం ఆవరణలో ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే చేతుల మీద అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ది రాజమండ్రి అధ్యక్ష కార్యదర్శుల మోతా బాల విజయ సారధి, గోపి లు, ఇతర కార్యవర్గంతో పాటు మాజీ గౌరవ అధ్యక్షులు మండేల శ్రీరామమూర్తి, కుడిపూడి పార్థ సారధి తదితరులతో కలసి ప్రెస్ క్లబ్ వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం.. వీ ఎల్ పురం వద్ద లారీల స్టాండ్ ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఒకే చోట్ల ఆయన శంకుస్థాపన నిర్వహించారు. అదే వేదికపై ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లోని ప్రింట్ అండ్ వీడియో ప్రతినిధులు అందరి సమక్షంలో.. ప్రెస్ క్లబ్ పాలక వర్గానికి రూ. 10 లక్షల మంజూరు పత్రాలను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధి లో మీడియా కీలకమైంది అన్నారు. దానిని దృష్టించి, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ భవనంలో ఆధునికీకరణ పనులకు నిధులు ఇవ్వడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి కాంపొనెంట్ నిధులనుండి ఎమ్మెల్యేగా నగర అభివృద్ధి నిమిత్తం తనకు కేటాయించిన రూ కోటి రూపాయలు నుంచి తొలి ప్రాధాన్యంగా 10 లక్షలు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మంజూరు చేయడం అత్యంత ఆనందంగా ఉందన్నారు. మరో 10 లక్షలు ఎన్టీవో సంఘానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను ప్రజా ప్రయోజనాలకు, సమాజానికి సేవలందించే సంస్థల అభివృద్ధికి వినియోగించాలనే ఉద్దేశంతో.. తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రెస్ క్లబ్ భవనాన్ని మరింత అభివృద్ధి చేసుకొని, జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగుతూ..సమ సమాజ స్థాపనలో మీరు మీవంతు కృషి చేయాలని ఎమ్మెల్యే వాసు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.. అధ్యక్ష కార్యదర్శులు మోతా బాల విజయ సారధి , గంద్రోతు వేణుగోపాల స్వామి (గోపి), ఉపాధ్యక్షులు.. పెద్దేటి శ్రీనివాస్ గంగాధర్, కొత్తపల్లి దుర్గా ప్రసాద్ లు, సంయుక్త కార్యదర్శిలు.. సోమాబత్తుల కృపానందం , కరుటూరి వెంకట నాగేంద్ర వర ప్రసాద్ లు, కార్యవర్గ సభ్యులు.. ఆకుల శ్రీనివాసరావు(ఈశ్వర్), కొట్టే మధు, రాజనాల వి వి సత్యనారాయణ, పాతగొలుసు చంటిబాబు, పాలవర్తి శ్రీనివాస్, గుడిపూడి గోపాలకృష్ణ, గరగ వి వి ప్రసాద్ తదితరులతో పాటు మాజీ గౌరవ అధ్యక్షులు మండేల శ్రీరామమూర్తి, మాజీ అధ్యక్షులు కుడిపూడి పార్థ సారధి, కందవల్లి శ్రీనివాస్, కె. రాజబాబు, అయ్యప్పస్వామి, ఫోటోగ్రాఫర్ బాబి, వీవీ రామకృష్ణ, విశ్వనాథ్, శివన్నారాయణ, కాళధర్, రాఘవరావు, ఎవిఎన్ సతీష్, కెమెరామెన్ వాసు, నాని, వెలుగూరి రవికుమార్, ఏబీసీ కిషోర్, ఆనంద్, వెంకట రమణ, రాజా, గుత్తుల మురళి, సూరంపూడి వెంకటరావు, తలుపులరావు, డి. శ్రీనివాస్, యర్రా బాబి, పురుషోత్తం, బూదిడి వీర్రాజు, దారని రాము, పెంకే శ్రీను, భూషణం, పితాని రవి, ఎస్ శ్రీనివాస్, విశాలాక్షి, రమేష్, నాగరాజు, నరేష్, యాకూబ్, పల్లా సత్యన్నారాయణ ఇతర ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళపై యాసిడ్ దాడి చేసిన నిందితురాలు అరెస్ట్



సీతానగరం, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గుళ్ళ గ్రామానికి చెందిన గెద్దం నవ్య (29)పై యాసిడ్ దాడి చేసిన కొడమంచిలి కుమారిని సీతానగరం పోలీ సులు అరెస్ట్ చేశారు. అక్రమ సంబంధం కారణంగా గొడవలు ఉండడంతో ది.10/10/ 2026వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నిందితురాలు బాధితురాలు ఇంట్లోనికి వెళ్లి ఆమె ముఖం పై యాసిడ్ పోసింది.దీంతో ఆమెకు ముఖం కుడి భుజం పై తీవ్ర గాయాలు అయ్యా యి.ఆమె ప్రస్తుతం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుప త్రిలో చికిత్స పొందుతుంది. http://cr.No.169/2026u/s124 (1), 329 (3)దీపీ కింద కేసు నమో దు చేసి నిందితురాలిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. క్షణికావేశంలో నేరాలు చేయకండి. ఒక నిమిషం ఆలోచించండి. నేరం చేస్తే జైలు శిక్ష కోర్టుల చుట్టూ తిరగడం తప్పదని చట్టం అందరికీ సమానమే నని, సీతానగరం ఎస్సై శ్రీను నాయక్ తెలియజేశారు.

రాజానగరం మండలంలో ఎంపీటీసీ సభ్యుల రిజర్వేషన్లు ఇవే...

అన్ రిజర్వుడు స్థానాలు

1. నందరాడ, 2. నరేంద్రపురం, 3. రాజానగరం-2, 4. ముక్కినాడ- మల్లంపూడి, 5.చక్రద్వారబంధం, 6. దివాన్ చెరువు-3, 7. వెలుగు బంధ

అన్ రిజర్వుడు మహిళా స్థానాలు

1. దివాన్ చెరువు-4, 2. నామవరం, 3. కూనవరం, 4. సీతారాంపురం, 5.రాజానగరం-1, 6. భూపాలపట్నం- పుణ్యక్షేత్రం, 7. సంపత్ నగరం, 8. కొత్త తుంగపాడు

బీసీ మహిళా స్థానాలు

1. దివాన్ చెరువు-2, 2. దివాన్ చెరువు-1, 3. రాజానగరం-3, 4. శ్రీకృష్ణపట్నం, 5. కానవరం

బీసీ జనరల్‌కు కేటాయించిన స్థానాలు

1. రాధేయపాలెం, 2. పల్ల కడియం- రామస్వామి పేట, 3. కొండ గుంటూరు, 4. తోకాడ

ఎస్సీ మహిళకు కేటాయించిన స్థానాలు : 1. పాలచర్ల, 2. జి యర్రంపాలెం

ఎస్సీ జనరల్‌కు కేటాయించిన స్థానాలు

1. పాత తుంగపాడు, 2. పరిణెల్లి పేట-తూర్పు గోనగూడెం, 3. కలవచర్ల

ఎస్సీ ,ఎస్టీ, బీసీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి రూ.1500, ఓసి అభ్యర్థులు నామినేషన్ దాఖలుకు రూ.3 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

"అమరజీవి జలధార"ద్వారా త్రాగునీటికి శాశ్వత పరిష్కారం : బత్తుల

279 కోట్లతో 93 గ్రామాలకు తీరనున్న దాహార్తి-బొడ్డు



కోరుకొండ, అక్టోబర్ 14, విశ్వం వాయిస్ న్యూస్ : రాజానగరం నియోజకవర్గంలోని ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదుర్కొంటు న్న త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 279 కోట్లతో "అమరజీవి జలధార"పథకం ద్వారా ఇంటింటికి సురక్షితమైన గోదావరి జిల్లాలను అందించాలన్న లక్ష్యంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం కోరుకొండ అర్బిని కాంప్లెక్స్ వద్ద "అమరజీవి జలధార" కార్యక్రమంలో 279 కోట్ల పనులకు ఎన్డీఏ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన, సురక్షితమైన గోదావరి జలాలను అందించాలనే సంకల్పంతో 297 కోట్లతో 'జల్ జీవన్ మిషన్' క్రింద మంజూరైన "అమరజీవి జలధార" ప్రాజెక్టుకు బత్తుల ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ"పవిత్ర గోదావరి నది మన చెంతనే ఉన్నప్పటికీ దశాబ్దాలుగా పరిశుభ్రమైన తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. దీంతో కోరుకొండ, సీతానగరం మండలాలలోని 93 గ్రామాల్లోని ప్రజలకు సురక్షిత మంచినీరు అందుతుందని,దీనిని రెండేళ్లలో పూర్తి చేసి, ప్రజల దాహర్తి తీరుస్తామన్నారు. ప్రజలు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి పట్టం కట్టి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తనకాల నాగేశ్వరరావు, నీరుకొండ వీరన్న చౌదరి, అద్దాల శ్రీను, అడపా శ్రీనివాస్, రొంగల శ్రీనివాస్,యర్రంశెట్టి పోలారావు, బదిరెడ్డి దొర, తెలగంశెట్టి శ్రీనివాస్, ముక్క రాంబాబు, తన్నీరు తాతాజీ, కొయ్య సామ్యూల్, మద్దిపాటి రజిని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పెళ్లికి ముందు ముఖం చూపిస్తే మరణమే..

ఓటీటీలో రచ్చ చేస్తున్న తెలుగు థ్రిల్లర్ మూవీ..



కొత్త కొత్త కంటెంట్ చిత్రాలకు ఓటీటీలో మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి ప్రచారం, హడావిడి లేకుండా విడుదలైన కొన్ని చిత్రాలు డిజిటల్ ప్లాట్ ఫామ్ లో మాత్రం దూసుకుపోతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న మూవీ కూడా అలాంటిదే. పెళ్లికి ముందు పరాయి పురుషుడికి ముఖం చూపిస్తే మరణశిక్ష విధించే వింత ఆచారం ఉన్న ఒక గ్రామం. ఊహకందని ఈ కట్టుబాటు నేపథ్యంగా తెరకెక్కిన తెలుగు సోషల్ డ్రామా గురించి ఇప్పుడు తెలుసుకుందామా. టాలీవుడ్ టాలెంటెడ్ నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన లేడీ ఓరియంటెడ్ సోషల్ థ్రిల్లర్ మూవీ 'పరదా'. భిన్నమైన కథాంశంతో తెరకెక్కిన ఈ సినిమా థియేట్రికల్ రన్ ముగియగానే ఊహించని విధంగా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే ప్రముఖ ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం సైలెంట్‌గా ప్రత్యక్షమైంది. ప్రస్తుతం తెలుగుతో పాటు మలయాళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అందుబాటులో ఉంది. ప్రవీణ్ కండ్రగుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్‌తో పాటు మలయాళ నటి దర్శన రాజేంద్రన్, టాలీవుడ్ ప్రముఖ నటి సంగీత (సంగీత క్రిష్) కీలక పాత్రలు పోషించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న కట్టుబాట్లు, మూఢనమ్మకాలు, పితృస్వామ్య వ్యవస్థ, అస్తిత్వ పోరాటం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. సినిమా కథ విషయానికొస్తే.. ఒక మారుమూల గ్రామంలో మహిళలు కఠినమైన ఆచారాలు, మునుగు (పరదా) పద్ధతులను పాటిస్తుంటారు. అలాంటి ఊరికి చెందిన సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ముఖం అనుకోకుండా ఒక మ్యాగజైన్‌లో కనిపిస్తుంది. దీంతో ఆమె జీవితం ఒక్కసారిగా తల్లకిందులవుతుంది. తనపై నిందలు మోపిన ఆ పరిస్థితులను ఎదుర్కొంటూ, తన గౌరవాన్ని కాపాడుకోవడానికి సుబ్బు చేసే సాహసయాత్రే ఈ సినిమా ప్రధాన కథాంశం. ఈ ప్రయాణంలో ఆమెకు ఎదురైన అనుభవాలు, రత్తమ్మ (సంగీత), అమి (దర్శన రాజేంద్రన్) పాత్రల మద్దతు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలిచాయి. సాధారణంగా ఏ చిత్రమైనా థియేటర్లలో విడుదలైన కనీసం నాలుగు వారాల తర్వాతే ఓటీటీలోకి వస్తుంటుంది. అయితే 'పరదా' మూవీ మాత్రం థియేట్రికల్ రన్ ముగిసిన వెంటనే మూడే వారాల వ్యవధిలో అమెజాన్ ప్రైమ్ వేదికగా డిజిటల్ ప్రేక్షకులను పలకరించింది. గోపి సుందర్ అందించిన సంగీతం, ముదుల్ సుజిత్ సెన్ సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులు, లేడీ ఓరియంటెడ్ కాన్సెప్ట్ చిత్రాలు ఇష్టపడే వారు ఇప్పుడు అమెజాన్ ప్రైమ్‌లో ఈ సోషల్ థ్రిల్లర్‌ను చూడొచ్చు. ప్రస్తుతం ఈ సినిమా నెట్టింట రుమ్మురేపుతుంది. ఈ సినిమాను థియేటర్లలో మిస్ అయినవారు ఇప్పుడు నెట్టింట చూడొచ్చు.



తెలుగులో మోస్ట్ వాంటెడ్ చైల్డ్ ఆర్టిస్ట్..

ఇప్పుడు బుల్లిరాజు ఒక్కో సినిమాకు ఎంత తీసుకుంటున్నాడంటే?

గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాగా ఫేమస్ అయిపోయాడు బుల్లి రాజు అలియాస్ రేవంత్. అందులో అతను చెప్పిన డైలాగులు, ఎక్స్ ప్రెషన్స్ కు ఆడియెన్స్ ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఈ చైల్డ్ ఆర్టిస్ట్ పలు సినిమాలతో బిజీ బిజీగా ఉంటున్నాడు. విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ఓవర్ నైట్ లో ఫేమస్ అయిపోయిన బుల్లిరాజు అలియాస్ రేవంత్. వెంకటేష్ కుమారుడి పాత్రలో అతను చేసిన అంతా ఇంతా కాదు. తన తండ్రిని ఇబ్బందిపెట్టిన వారిపై బాబులా తిరుతూ ఆడియన్స్ ను కడుపుబ్బా నవ్వించాడు రేవంత్. సినిమా కూడా భ్లాక్ బస్టర్ కావడంతో బుల్లి రాజుకు సినిమా అవకాశాలు క్యూ కట్టాయి. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత శ్రీ విష్ణు సింగిల్ సినిమాలో యాక్ట్ చేశాడు బుల్లిరాజు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకరవరప్రసాద్ గారు, నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన అనగనగా ఓ రాజు సినిమాల్లోనూ మెరిశాడీ చైల్డ్ ఆర్టిస్ట్. ఇక ఇటీవల మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన 'కొరియన్ కనకరాజు' సినిమాలోనూ ఓ కీలక పాత్రలో కనిపించాడు బుల్లిరాజు. ఇలా మొత్తానికి స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటిస్తూ బిజీ బిజీగా ఉంటున్నాడు బుల్లిరాజు. ఈ నేపథ్యంలో ఈ బాలనటుడి రెమ్యునరేషన్ ఎంతన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం సినిమా బడ్జెట్‌ను బట్టి బుల్లి రాజు ఒక రోజుకు ఏకంగా లక్ష రూపాయలు తీసుకుంటున్నాడట. అలాగే భారీ బజ్ ఉన్న సినిమాలకి ఈ పారితోషికం మరింత పెరుగుతోందన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇన్నీ సోషల్ మీడియాలో వస్తోన్న రూమర్లే. వీటిలో నిజమెంతుందో తెలియదు కానీ ప్రస్తుతం బుల్లితెర రెమ్యునరేషన్ వార్తల నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి. అలాగే ని బుల్లి రాజు గాని అతని పేరెంట్స్ కానీ ఎక్కడ ఈ రెమ్యునరేషన్ గురించి మాట్లాడిన దాఖలాలు లేవు. సాధారణంగా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టులకు ఈ రేంజ్ రెమ్యునరేషన్ ఉండదు. అయితే బుల్లిరాజుకు ఉన్న క్రేజ్ దృష్ట్యా నిర్మాతలు కూడా ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు వెనకాడడం లేదని తెలుస్తోంది. ఇక బుల్లిరాజు కోసమే కొందరు దర్శకులు తమ సినిమాల్లో కొన్ని కామెడీ ట్రాక్ లు కూడా రాసుకుంటున్నారని సమాచారం. ఇక రీసెంగ్‌గా రోహన్ తెల్ల కాగితం సినిమాలో నటించాడు బుల్లి రాజు. అలాగే శ్రీ విష్ణు హీరోగా తెరకెక్కిన కామ్రేడ్ కల్యాణ్ సినిమాలోనూ కనిపించాడు. ప్రస్తుతం ఈ బుడ్డోడి చేతిలో పలు సినిమాలు ఉన్నాయని సమాచారం.



'ఫౌజీ' హీరోయిన్ బర్త్ డే..

రుచికరమైన వంటకాలతో ప్రభాస్ సర్‌ప్రైజ్..



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తన 'ఫౌజీ' హీరోయిన్ ఇమాన్వీ మర్చిపోలేని సర్ ప్రైజ్ ఇచ్చారు. ఇవాళ (అక్టోబర్ 14) ఆమె పుట్టిన రోజు కావడంతో ప్రభాస్ ప్రత్యేకమైన విందు అందించారు. పలు రకాల నాన్-వెజ్ వంటకాలు, స్వీట్లను ఇమాన్వీకి పంపించారు. పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ మంచి భోజన ప్రియుడన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆయన తినడమే కాదు, ఆయనతో పాటుగా ఉండేవారికి కూడా రుచికరమైన వంటకాలు అందిస్తుంటారు డార్లింగ్. ముఖ్యంగా ఆయనతో పని చేసే నటీనటులకు ఇంటి నుంచి మంచి రుచికరమైన భోజనం తెపిస్తారు. ఒకటి కాదు.. రెండు కాదు.. లెక్కలేనన్ని వెరైటీలతో నాన్ వెజ్ వంటకాలు, స్వీట్స్.. ఇలా ఎన్నో రకాల ఫుడ్ ఐటమ్స్ సెట్ కు తీసుకొచ్చి మరీ అందరికీ తినిపిస్తుంటారు. అందుకే ప్రభాస్ ఆతిథ్యం గురించి సినిమా ఇండస్ట్రీలో ఎంతో గొప్పగా చెప్పుకుంటారు. బాలీవుడ్, కోలీవుడ్, శాండల్ వుడ్, మాలీవుడ్.. ఇలా అన్ని రకాల ఇండస్ట్రీల హీరోలు, హీరోయిన్లు, యాక్టర్స్ ప్రభాస్ ఆతిథ్యం రుచి చూసిన వారే. ఇప్పుడు తాజాగా తన రుచికరమైన విందుతో హీరోయిన్ ఇమాన్వీని సర్‌ప్రైజ్ చేశారు ప్రభాస్. వివరాల్లోకి వెళితే.. క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న సినిమా 'ఫౌజీ'. పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కుతోన్న ఈ సినిమాతో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఇమాన్వీ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. మంగళవారం(అక్టోబర్ 13) ఆమె తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, సినీ అభిమానులు, నెటిజన్లు ఇమాన్వీకి బర్త్ డే విషెస్ చెప్పారు. ఫౌజీ మేకర్స్ కూడా ఓ స్పెషల్ పోస్టర్ తో ఈ బ్యూటీకి బర్త్ డే విషెస్ చెప్పారు. ఇక ప్రభాస్ కూడా తన దైన స్టైల్ లో ఇమాన్వికి బర్త్ డే ట్రీట్ అందించారు. ఆమె కోసం తన ఇంటి నుంచి రకరకాల వెరైటీ వంటకాలు పంపించారు. ఈ విషయాన్ని ఇమాన్వి సోషల్ మీడియాలో పంచుకుంది. 'మనసు, కడుపు రెండూ ఎప్పటికీ నిండుగానే ఉంటాయి. థ్యాంక్యూ ప్రభాస్ గారు' అని ప్రభాస్ కు స్పెషల్ గా థ్యాంక్స్ చెప్పింది ఇమాన్వీ. ఇదే సందర్భంగా ప్రభాస్ పంపిన వంటకాలకు సంబంధించిన ఫొటో, వీడియోని అభిమానులతో పంచుకుంది అందాల తార. టేబుల్ పై ఉన్న ఫుడ్ వెరైటీలన్నీ అందులో చూపించింది. ప్రస్తుతం ఇమాన్వీ షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



టీ20ల్లోనే అభిషేక్ శర్మ షాకింగ్ రికార్డ్..

కెరీర్‌లోనే అత్యంత చెత్త ఇన్నింగ్స్ ఇదే..!



అభిషేక్ శర్మ వెస్టిండీస్‌తో హైదరాబాద్ టీ20 మ్యాచ్‌లో అరుదైన గణాంకం నమోదు చేసుకున్నాడు. 24 బంతుల్లో 29 పరుగులు చేసిన అతడు, కనీసం 20 బంతులు ఎదుర్కొన్న టీ20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లలో తన కెరీర్‌లో అత్యల్ప స్ట్రైక్ రేట్‌ను (120.83) నమోదు చేశాడు. సాధారణంగా దూకుడైన బ్యాటర్ అయినప్పటికీ, ఈ ఇన్నింగ్స్ గణాంకాల ప్రకారం కొత్త రికార్డు సృష్టించింది.టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓ అరుదైన గణాంకం నమోదైంది. 24 బంతులు ఎదుర్కొన్న అభిషేక్ 29 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 120.83గా నమోదైంది. కనీసం 20 బంతులు ఎదుర్కొన్న టీ20 ఇన్నింగ్స్‌లను పరిగణనలోకి తీసుకుంటే, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అభిషేక్ శర్మకు ఇదే అత్యల్ప స్ట్రైక్ రేట్.

24 బంతుల్లో 29 పరుగులు..

వెస్టిండీస్‌తో హైదరాబాద్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో అభిషేక్ శర్మ తన సహజమైన దూకుడైన బ్యాటింగ్‌కు భిన్నంగా ఆడాడు. మొత్తం 24 బంతులు ఎదుర్కొని 29 పరుగులు చేశాడు. దీంతో అతడి స్ట్రైక్ రేట్ 120.83గా నమోదైంది. కనీసం 20 బంతులు ఎదుర్కొన్న అతడి టీ20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లను పరిశీలిస్తే ఇదే అత్యల్ప స్ట్రైక్ రేట్ కావడం విశేషం.

గత రికార్డు కూడా ఆస్ట్రేలియాపైనే..

అభిషేక్ శర్మకు ఇంతకుముందు అత్యల్ప స్ట్రైక్ రేట్ నమోదైన ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాపై వచ్చింది. 2025లో క్వారాలో జరిగిన మ్యాచ్‌లో అతడు 21 బంతుల్లో 28 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతడి స్ట్రైక్ రేట్ 133.33గా ఉంది. ఇప్పుడు వెస్టిండీస్‌పై హైదరాబాద్‌లో 29 పరుగులు చేసినా, 24 బంతులు ఆడటంతో అతడి స్ట్రైక్ రేట్ 120.83కు పడిపోయింది. ఇదే జాబితాలో మూడో స్థానంలో దక్షిణాఫ్రికాపై అహ్మదాబాద్‌లో 2025లో చేసిన 34 పరుగుల ఇన్నింగ్స్ ఉంది. 21 బంతుల్లో 34 పరుగులు చేసిన అభిషేక్ 161.90 స్ట్రైక్ రేట్ సాధించాడు.

సాధారణంగా దూకుడైన బ్యాటర్‌గా గుర్తింపు..

అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో వేగంగా పరుగులు చేయగల బ్యాటర్‌గా గుర్తింపు పొందాడు. పవర్‌ప్లేలో బౌండరీలు సాధించడం, బౌలర్లపై ఒత్తిడి పెంచడం అతడి బ్యాటింగ్‌లో ప్రధాన బలం. అయితే ప్రతి మ్యాచ్‌లో ఒకే వేగంతో పరుగులు చేయడం సాధ్యం కాదు. పరిస్థితులకు అనుగుణంగా కొన్నిసార్లు ఎక్కువ బంతులు ఎదుర్కోవాల్సి వస్తుంది. హైదరాబాద్ మ్యాచ్‌లో నమోదైన 24 బంతుల్లో 29 పరుగుల ఇన్నింగ్స్ కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుంది. అయితే గణాంకాల పరంగా మాత్రం ఇది అభిషేక్ శర్మ టీ20 అంతర్జాతీయ కెరీర్‌లో కనీసం 20 బంతులు ఎదుర్కొన్న ఇన్నింగ్స్‌లలో అత్యల్ప స్ట్రైక్ రేట్గా నిలిచింది.

భారత్‌పై సెంచరీతో షాయ్ హోప్ అరుదైన హిస్టరీ

ఒకేసారి ఇన్ని రికార్డులా..?



భారత్‌పై షాయ్ హోప్ అరుదైన టీ20 సెంచరీతో చరిత్ర సృష్టించాడు. ఇది అతనికి మూడో టీ20 సెంచరీ, వెస్టిండీస్ తరపున ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. క్రిస్ గేల్ రికార్డును అధిగమించనేమీ కాకుండా, కెప్టెన్‌గా పలు ఘనతలు సాధించాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో సిరీస్‌ను 2-2తో సమం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. భారత్ పర్యటన వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్‌కు కలల పర్యటనగా మారుతోంది. తొలుత వన్డేల్లో రెండు సెంచరీలు బాదిన ఈ స్టైలిష్ కుడిచేతి వాటం బ్యాటర్.. టీ20ల్లోనూ అద్భుతమైన స్థిరత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. హైదరాబాద్‌లో భారత్‌తో జరిగిన నాలుగో టీ20లో షాయ్ హోప్ అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడుతూ ఒకేసారి ఎన్నో రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ పేరిట ఉన్న ఘనతను కూడా అధిగమించాడు.

టీ20ల్లో మూడో సెంచరీ.. వెస్టిండీస్‌లో తొలి బ్యాటర్‌గా హోప్

హైదరాబాద్ వేదికగా షాయ్ హోప్ తన మూడో టీ20 అంతర్జాతీయ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో టీ20ల్లో మూడు సెంచరీలు చేసిన తొలి వెస్టిండీస్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ వర్షంలనలో భారత్‌పైనే అతడు మూడు సెంచరీల్లో రెండు సాధించడం విశేషం. 31 ఏళ్ల హోప్.. క్రిస్ గేల్, ఎవిన్ లూయిస్‌ను అధిగమించాడు. వీరిద్దరూ టీ20ల్లో చెరో రెండు సెంచరీలు చేశారు. పూర్తి సభ్య దేశాల బ్యాటర్లలో రోహిత్ శర్మ, గ్లెన్ మ్యాక్స్‌వెల్, సూర్యకుమార్ యాదవ్, ఫిల్ సాల్ట్ మాత్రమే హోప్ కంటే ముందున్నారు. వేగవంతమైన టీ20 సెంచరీల విషయంలో ఇది హోప్‌కు రెండో అత్యంత వేగవంతమైన శతకం. వెస్టిండీస్ తరపున సంయుక్తంగా ఐదో అత్యంత వేగవంతమైన టీ20 సెంచరీగా నిలిచింది. ఈ సిరీస్‌లోనే రాంచీలో హోప్ 45 బంతుల్లో అజేయంగా 102 పరుగులు చేశాడు. అయితే జాన్సన్ చార్లెస్ 39 బంతుల్లో చేసిన సెంచరీ రికార్డును మాత్రం అందుకోలేకపోయాడు.

28 బంతుల్లో హోప్ సెంచరీ.. గేల్ రికార్డు సమం

హైదరాబాద్ మ్యాచ్‌లో కేవలం 28 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసిన హోప్ మరో అరుదైన ఘనత సాధించాడు. వెస్టిండీస్ తరపున టీ20ల్లో అత్యధిక 50ం సార్లు చేసిన క్రిస్ గేల్ రికార్డును సమం చేశాడు. గేల్, హోప్ ఇద్దరి ఖాతాలోనూ 16 చొప్పున 50ం సార్లు ఉన్నాయి. అయితే సెంచరీల విషయంలో హోప్ ముందంజలో ఉన్నాడు. గేల్ రెండు సెంచరీలు, 14 అర్ధశతకాలు సాధించగా.. హోప్ మూడు సెంచరీలు, 13 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు.

మరో అరుదైన రికార్డు

ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో మూడు 50ం స్కోర్లు సాధించిన రెండో కరీబియన్ బ్యాటర్‌గా హోప్ నిలిచాడు. 2022లో భారత్‌పైనే నికోలస్ పూరన్ ఈ ఘనత సాధించాడు. అంతేకాదు.. ఒక ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో మూడు 50ం స్కోర్లు సాధించిన నాలుగో కెప్టెన్‌గా కూడా హోప్ రికార్డుల్లోకి ఎక్కాడు. అతడి కంటే ముందు విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ ఈ ఘనత సాధించారు. షాయ్ హోప్ అద్భుత బ్యాటింగ్‌తో హైదరాబాద్‌లో వెస్టిండీస్ భారీ స్కోర్ నమోదు చేసింది. భారత్ ముందు 247 పరుగుల లక్ష్యాన్ని ఉంచి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసేందుకు వెస్టిండీస్ పోరాటాన్ని మరింత ఆసక్తికరంగా మార్చింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
కైలా వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్థ వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
తీర్థ వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com